RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 57 శుక్రవారం 10 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## స్థానిక ఎన్నికలకు

# తెలంగాణ హైకోర్టు బ్రేక్

- బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- హైకోర్టులో పిటిషన్లు దాఖలు
- రెండ్రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు
- జీవో నెంబర్ 9పై కూడా స్టే
- జీవో అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- తదుపరి విచారణ 6 వారాలకు వాయిదా
- 6 వారాల పాటు నిలిచిపోయిన ఎన్నికల ప్రక్రియ
- నిలిచిపోయిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ
- నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం 9పై హైకోర్టు స్టే విధించింది. ఈ మేరకు జీవో అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా హైకోర్టు స్టే విధించింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాల దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగిన విషయం తెలిసిందే. హైకోర్టు స్టేతో ఎన్నికల ప్రక్రియ ఆరు వారాలపాటు నిలిచిపోనుంది.

- మిగతా 2 లో

## హైకోర్టు తీర్పు కాపీ రాగానే సుప్రీంకు!

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు కాపీ రాగానే సుప్రీంకు వెళ్లే యోచనలో రేవంత్ సర్కారు
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే
- రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని స్పష్టం చేసిన మంత్రి శ్రీహరి
- బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బీసీలు నిరాశ చెందవద్దని మంత్రి భరోసా



స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్-9పై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. అయితే, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరతామని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో బీసీ వర్గాలు ఏమాత్రం నిరాశ చెందవద్దని, ప్రభుత్వం వారికి

- మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్

- గెలిస్తేనే పలుకుబడి
- కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్
- స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న బండి సంజయ్
- తనకు గ్రూపులు లేవని వెల్లడి
- రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను వెల్లడిస్తుందన్న సంజయ్



2 లో

## ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా



2 లో

- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు
- స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే
- కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్న హరీశ్ రావు
- ఆరు గ్యారెంటీల లాగే బీసీలను మోసం చేసే ప్రయత్నమని విమర్శ
- చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ వేదికగా పోరాడాలని రేవంత్ కు సవాల్
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్
- ఢిల్లీ పోరాటంలో కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమని ప్రకటన

## ఏపీలో 31 మంది అఖిల భారత సర్వీసు అధికారుల బదిలీ

- పలు కీలక శాఖల్లో భారీగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు
- వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ నియామకం
- కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా చక్రధర్ బాబుకు బాధ్యతలు
- ఏపీపీఎస్సీ కార్యదర్శిగా రవి సుభాష్‌కు కొత్త పోస్టింగ్
- పౌరసరఫరాల సంస్థ సీఎండీగా శివశంకర్ లోతేటి




2 లో

## ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి

- ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వంపై యూకే మద్దతు
- భారత్‌కు దాని సరైన స్థానం దక్కాలని వ్యాఖ్యానించిన ప్రధాని కీర్ స్టార్మర్
- ప్రధాని మోదీతో భేటీ అనంతరం కీలక ప్రకటన చేసిన బ్రిటన్ ప్రధాని
- గత పదేళ్లలో అతిపెద్ద వాణిజ్య బృందంతో భారత్‌కు వచ్చినట్లు వెల్లడి
- యూకేలో బాలీవుడ్ చిత్రాల నిర్మాణానికి ఒప్పందం కుదిరినట్లు ప్రకటన



ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కాలన్న వాదనకు బ్రిటన్ నుంచి బలమైన మద్దతు లభించింది. ప్రపంచ వేదికపై భారత్ తన 'సరైన స్థానాన్ని' పొందాలని యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ స్పష్టం - మిగతా 2 లో

## ఏపీలో వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ఫోకస్

- ఆర్ఎస్కేల ప్రక్షాళనకు ఆదేశం
- సచివాలయంలో వ్యవసాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్కే) పునర్వ్యవస్థీకరణకు ఆదేశం
- భూసారం పెంచి ఉత్పాదకత సాధించాలని అధికారులకు సూచన
- 2026 ఖరీఫ్ నాటికి సేంద్రియ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలన్న సీఎం
- రసాయన ఎరువుల వాడకం తగ్గింపుపై రైతులకు అవగాహన కల్పించాలన్న చంద్రబాబు



రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కొత్త దిశానిర్దేశం చేసేలా సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్కే) స్వరూపాన్ని పూర్తిగా మార్చి, వాటిని రైతులకు సమస్త సేవలు అందించే కీలక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు ప్రభుత్వ సేవలు అందించడంలో ఆర్ఎస్కేలే ప్రధాన పాత్ర పోషించాలని స్పష్టం చేశారు. రైతులు ప్రతి చిన్న అవసరానికి వేర్వేరు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, అన్ని సేవలు ఒకేచోట లభించేలా - మిగతా 2 లో

## రైతుకు ధర దక్కాలి... వినియోగదారుడికి ధర తగ్గాలి...

# ఇదే మన లక్ష్యం

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- రైతుకు లాభం, వినియోగదారుడికి మేలు లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- రాష్ట్రంలోని 218 మార్కెట్ యార్డుల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచన
- రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ సాగును ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి
- రైతు బజార్ల ఆధునికీకరణ, మొబైల్ బజార్ల ఏర్పాటు అంశం పరిశీలించాలని ఆదేశం
- రబీ సీజన్‌కు ఎరువుల పంపిణీలో పక్కా ప్రణాళిక, అక్రమాలకు తావివ్వొద్దని హెచ్చరిక



"రైతు పండించిన పంటకు సరైన ధర దక్కాలి, అదే సమయంలో ఆ పంటను కొనుగోలు చేసే వినియోగదారుడిపై అధిక భారం పడకూడదు. ఈ రెండింటినీ సమన్వయం చేయడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు ఈ దిశగా కలిసి పనిచేసి, రైతులు, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి అచ్చెన్నాయుడు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కీలక

- మిగతా 2 లో

# సంపాదకీయం

## స్వచ్ఛత ఉంటేనే స్వస్థత

మానవాళికి తిండీ నీరూ ఎంత అవసరమో, చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమూ అంతే ముఖ్యం. ఇంటి చుట్టూ చెత్త, మురికి చేరితే అంటు వ్యాధులకు దారి తీసి, అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. వాటి నుంచి బయటపడేందుకు డబ్బు వెచ్చించాలి. రెక్కాడితే గానీ డొక్కాడని వారు పనులకు వెళ్ళలేక ఆర్థికంగా ఇబ్బందులకు లోనవుతారు. అందుకే మనం ఇంటినీ పరిసరాలనూ పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని, స్వచ్ఛాంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఆనంద, ఆరోగ్య, ఆర్థిక ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత.స్వచ్ఛాంధ్ర ఉద్యమం ఈనాటిది కాదు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే 'పచ్చదనం%-% పరిశుభ్రత' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు జరిపి, పల్లెలు - పట్టణాల్లో పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన కలిగించారు. వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేసి, చిట్టడవుల్లో కూడా భారీగా మొక్కలు నాటించి, పోషించి, అటవీ విస్తీర్ణాన్ని కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో పెంచారు. ఆ అనుభవాన్ని గుర్తించి, ఆయన ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫారసుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని రూపొందించి, ఈ స్వచ్ఛతా ఉద్యమానికి నిధులు సమకూరుస్తున్నది.ప్రస్తుతం చెత్తాచెదారం తొలగించడంతో పాటు చెత్త నుంచి సంపదను సృష్టించే బృహత్ కార్యానికి శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది తొలినాళ్లలో మొదలుపెట్టిన 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ప్రధానంగా మున్సిపల్, పంచాయతీ రాజ్, విద్య, ఆరోగ్యం, దేవాదాయ, పర్యావరణ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి శాఖకు స్పష్టమైన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు (%ఖూ×ం%) నిర్ణయించి, పారదర్శక పర్యవేక్షణ వ్యవస్థను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఓ ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళు_న్నారు. నెలకో థీమ్‌తో ప్రతి మూడవ శనివారం క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి, ప్రజలతో మమేకమై చెత్తను నిర్మూలించే కార్మికుల కష్ట సుఖాలు కూడా తెలుసుకుంటూ వారిని ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారు. పేరుకుపోయిన చెత్తను తొలగించడం, మొక్కలు నాటించడం, పరిసరాలను శుభ్రం చేయించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించడం, ఈ%-%వేస్ట్ మేనేజ్‌మెంట్, కంపోస్ట్ తయారీ వంటివెన్నో వినూత్న కార్యక్రమాలు పరిశీలిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆయా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రే స్వయంగా పాలుపంచుకుంటున్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. రాష్ట్రంలో రోజుకు సుమారు 8,900 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వాటిని సమర్థంగా నిర్వహించేందుకు 1,500 పైగా ఎలక్ట్రిక్ వాహనాలనూ, ఆధునిక యంత్రాలనూ మున్సిపాలిటీలకు ప్రభుత్వం అందించింది. గత ప్రభుత్వ హయాంలో కొండల్లా పేరుకుపోయిన 85.9 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఇప్పటికే తొలగించారు. వచ్చే జనవరి లోపు మిగిలిన చెత్తను తొలగించి, భవిష్యత్తులో పోగుపడే అవకాశం లేకుండా, ఇంటింటా హోమ్ కంపోస్టింగ్, కిచెన్ గార్డెనింగ్‌ను ప్రోత్సహించనున్నారు. వైజాగ్, గుంటూరు నగరాల్లో ఇప్పటికే రెండు 'వేస్ట్ టు ఎనర్జీ' ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. వాటి నుంచి సుమారు 30 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతున్నది. ఇంకో ఆరు 'వేస్ట్ టు ఎనర్జీ' ప్రాజెక్టులు నెల్లూరు, రాజమండ్రి, కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతిలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వ్యర్థాలను విద్యుత్తుగా మార్చే ఈ ప్రక్రియలో దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలుస్తోంది.రాష్ట్రంలో ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించారు. కాబట్టి, బాధ్యత గల పలు శాఖలు ప్రభుత్వ రంగంలో పనిచేసే పారిశుధ్య యంత్రాంగం, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. వాటికి బదులు బయో - డీగ్రేడబుల్ ఉత్పత్తుల ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలి. వీటికి కూడా ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు కల్పించింది.ఈ స్వచ్ఛతా కార్యక్రమాలు ఇంకా ఉధృతంగా చేయాలనే సంకల్పంతో, బాగా పనిచేసి సానుకూల మార్పునకు నడుం బిగించిన వ్యక్తులకు, శాఖలకు, స్వచ్ఛంద సంస్థలకు గౌరవం ఇచ్చి, ఇంకా ఎక్కువ మంది ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేసే లక్ష్యంతో 'స్వచ్ఛాంధ్ర అవార్డ్స్%-%2025'కి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. రాష్ట్రంలోని 21 విభాగాల్లో దాదాపుగా 1,20,000 సంస్థలు పోటీలో పాల్గొన్నాయి. అధికారులు పారదర్శకంగా వ్యవహరించి, మూడు దశల్లో పరిశీలన చేసి రాష్ట్ర స్థాయిలో 69 అవార్డులనూ, జిల్లా స్థాయిలో 1,257 అవార్డులనూ ప్రకటించారు. స్వచ్ఛత మన అందరి బాధ్యత అని తెలియపరిచే కార్యక్రమం ఇది. రానున్న రోజుల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో ప్రజలందరూ భాగస్వాములవుతారని ఆశిద్దాం.

## ఏపీలో వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ఫోకస్

**మొదటిపేజీ తరువాయి** - ఆర్ఎస్కేలను పునర్వ్యవస్థీకరించాలని సూచించారు.రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు భూసారాన్ని పరిరక్షించడం అత్యంత ముఖ్యమని చంద్రబాబు పేర్కొన్నారు. భూమికి అవసరమైన పోషకాలను అందించి, సారాన్ని పెంచడం ద్వారానే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. భూసారంలో ఉన్న లోపాలను శాస్త్రీయంగా గుర్తించి, వాటిని సరిదిద్దేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాబోయే రోజుల్లో సేంద్రియ, ప్రకృతి సేద్యానికి పెద్దపీట వేయాలని సీఎం స్పష్టం చేశారు. 2026 ఖరీఫ్ సీజన్ నాటికి రైతులు పెద్ద ఎత్తున సేంద్రియ సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని లక్ష్యంగా నిర్దేశించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం వల్ల పర్యావరణానికి, రైతు ఆరోగ్యానికి, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో వివరించి వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న ఏ మార్పు అయినా క్షేత్రస్థాయి సిబ్బందికి ముందుగా పూర్తిస్థాయిలో తెలిసి ఉండాలని, అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్



**మొదటిపేజీ తరువాయి** - స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సొంత పార్టీ నేతలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే నీచమైన పని మరొకటి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో ఈరోజు ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి" అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ సొంత గ్రామాల్లో, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే వారికి గౌరవం, పలుకుబడి ఉంటాయని తేల్చిచెప్పారు.అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ, "గెలుపు అవకాశాలే ప్రామాణికంగా సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం మాత్రమే అంతిమం కాదు" అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, టిక్కెట్లు ఆశించే వారు నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని బండి సంజయ్ అన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నయా పైసా ఇవ్వడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిధులను దారి మళ్లించి పల్లెలను నాశనం చేసింది" అని ఆయన ఆరోపించారు. అటువంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి మూడుసార్లు వెళ్లి ఓటు అభ్యర్థించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## రైతుకు ధర దక్కాలి... వినియోగదారుడికి ధర తగ్గాలి... ఇదే మన లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి** - ఆదేశాలు జారీ చేశారు.

**మార్కెట్ యార్డుల ఆధునికీకరణకు మాస్టర్ ప్లాన్**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 218 వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్రమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డుల పరిధిలోని ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "మార్కెట్ యార్డుల్లో కోల్డ్ చైన్ వ్యవస్థలు, అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు వంటివి ఏర్పాటు చేయాలి. దీనివల్ల పంట నిల్వ సామర్థ్యం పెరిగి, రైతులకు మెరుగైన ధర లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. రైతు బజార్లను పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలని, పట్టణ ప్రాంతాల్లో అవసరమైన భూమిని అంచనా వేయాలని చెప్పారు. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని తెలిపారు. నిధుల సమీకరణ కోసం మార్కెట్ కమిటీలు, రైతు బజార్లను కలిపి ఒక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల పత్తికొండలో టమాటో ధరలు పడిపోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అలాంటి పరిస్థితుల్లో పంటను నేరుగా రైతు బజార్లకు తరలించి ప్రజలకు అందుబాటు ధరలకు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.

**రసాయనాలకు చెక్.. సేంద్రియ సాగుకు జై**

రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. "ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందనే అపోహతో రైతులు భూసారాన్ని దెబ్బతీస్తున్నారు.



ఈ ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యం కూడా పాడవుతోంది. ఈ విధానానికి స్వస్తి పలకాలి" అని అన్నారు.2026 ఖరీఫ్ నాటికి సేంద్రీయ సాగును గణనీయంగా పెంచేలా, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేలా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. భూసారాన్ని పెంచే పోషకాలపై దృష్టి సారించి, ప్రకృతి సేద్యం వల్ల కలిగే ఆర్థిక, ఆరోగ్య ప్రయోజనాలను రైతులకు వివరించాలని చెప్పారు. రైతులకు అన్ని రకాల సేవలు అందించేలా రైతు సేవా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించాలని తెలిపారు.

**రబీకి పక్కా ప్రణాళిక.. ఎరువుల పంపిణీపై కఠిన వైఖరి**

రబీ సీజన్‌కు ఎరువుల కొరత లేకుండా చూడాలని, పంపిణీలో పారదర్శకత పాటించాలని సీఎం స్పష్టం చేశారు. అధికారులు రబీకి 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ, "భూసార పరీక్షల నివేదికల ఆధారంగా రైతులకు ఎంత ఎరువు అవసరమో నిర్దేశించాలి. సాగు విస్తీర్ణాన్ని బట్టి సరఫరా జరగాలి. ఆధార్ ఆధారితంగానే యూరియా పంపిణీ చేసి, అక్రమ రవాణాను అరికట్టాలి. ప్రతి రైతు, కౌలు రైతుకు ఎంత యూరియా ఇచ్చారనే దానిపై పక్కా రికార్డులు నిర్వహించాలి" అని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ధాన్యం సేకరణ లక్ష్యం గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికంగా 51 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్దేశించినట్లు అధికారులు తెలపగా, రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు.

**ప్రత్యామ్నాయ పంటలు.. అనుబంధ రంగాలపై దృష్టి**

ఈ సమీక్షలో, ప్రధాని ప్రారంభించనున్న 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'పై కూడా చర్చించారు. ఈ పథకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. సెరికల్చర్ (పట్టు పరిశ్రమ) రంగంలో కర్ణాటకతో పోలిస్తే ఏపీ వెనుకబడి ఉండటంపై విశ్లేషణ చేయాలన్నారు. పట్టు ఉత్పత్తి యంత్రాలను ఎంఎస్ఎంఈల ద్వారా సబ్సిడీపై అందించాలని, ఈ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం కూడా తీసుకోవాలని చెప్పారు. ఉల్లి, టమాటో, మిర్చి వంటి పంటల విషయంలో ధరలు పడిపోకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో జీలుగు బెల్లం, వెదురు ఉత్పత్తులను అరకు కాఫీ తరహాలో ప్రోత్సహించాలని, పుట్టగొడుగుల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటల మద్దతు ధరల పోస్టర్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

## ఏపీలో 31 మంది అఖిల భారత సర్వీసు అధికారుల బదిలీ

**మొదటిపేజీ తరువాయి** - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న 31 మంది అఖిల భారత సర్వీసు (ఏఐఎస్) అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పలు కీలక శాఖలకు కొత్త అధిపతులు రానున్నారు.ఈ బదిలీల్లో భాగంగా పలువురు సీనియర్ అధికారులకు ముఖ్యమైన బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సామున్‌ను నియమించగా, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ బాధ్యతలను చక్రధర్ బాబుకు అప్పగించారు. అదేవిధంగా, ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) కార్యదర్శిగా రవి సుభాష్, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా శివశంకర్ లోతేటి బాధ్యతలు చేపట్టనున్నారు. పౌరసరఫరాల శాఖ వైస్ ఛైర్మన్‌గా ఎస్. ఢిల్లీరావు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్‌గా పి. రంజిత్ బాషా, హౌసింగ్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్‌గా అరుణ్ బాబు నియమితులయ్యారు.

**పూర్తి జాబితా!**

1. కొల్లాబత్తుల కార్తీక్ - నంద్యాల జాయింట్ కలెక్టర్
2. శ్రీధర్ బాబు - కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్
3. శుభమ్ బన్సల్ - పరిశ్రమల శాఖ డైరెక్టర్
4. మనజీర్ జిలానీ - వ్యవసాయ శాఖ డైరెక్టర్
5. అభిషేక్ గౌడ - ఏలూరు జాయింట్ కలెక్టర్
6. రవిసుభాష్ - ఏపీపీఎస్సీ కార్యదర్శి
7. నూరుల్ - కర్నూలు జాయింట్ కలెక్టర్
8. శివశంకర్ లోతేటి - ఏపీఎస్సీడీసీఎల్ సీఎండీ
9. ఢిల్లీ రావు - పౌరసరఫరాల శాఖ వైస్ ఛైర్మన్
10. రాహుల్ మీనా - రాజమండ్రి మున్సిపల్ కమిషనర్
11. పి. రంజిత్ బాషా - ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్
12. అపూర్వ భరత్ - కాకినాడ జాయింట్ కలెక్టర్
13. మౌర్య భరద్వాజ్ - శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్
14. అరుణ్ బాబు - హౌసింగ్ కార్పొరేషన్ వైస్ సీఎండీ
15. జేవీ మురళి - సీసీఎల్ఏ కార్యదర్శి
16. సహదిత్ వెంకట్ త్రివినాగ్ - గృహనిర్మాణ శాఖ డిప్యూటీ కార్యదర్శి
17. టీఎస్ చేతన్ - సీసీఎల్ఏ సంయుక్త కార్యదర్శి
18. కొమ్మిశెట్టి మురళీధర్ - ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి
19. ప్రసన్న వెంకటేశ్ - లెదర్ ఇండస్ట్రీస్ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ
20. బి. నవ్య - రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వైస్ చైర్మన్
21. ఎస్. భరణి - స్టెప్ కమిషనర్
22. ప్రవీణ్ ఆదిత్య - ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ
23. తిరుమణి శ్రీపూజ - అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్
24. కేఎల్ విశ్వనాథన్ - ఐ అండ్ పీఆర్ డైరెక్టర్
25. గోవిందరావు - పౌరసరఫరాల శాఖ
26. ఎస్. చిన్నరాముడు - ఎస్సీ కమిషన్ కార్యదర్శి
27. జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ - ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ
28. ఎస్ఎస్ భావన - బాపట్ల జాయింట్ కలెక్టర్
29. సి. విష్ణుచరణ్ - సోషల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ కార్యదర్శి
30. ఎస్ఎస్ శోభిక - వైద్యఆరోగ్య శాఖ డిప్యూటీ కార్యదర్శి
31. అభిషేక్ కుమార్ - ఏపీ మారిటైం బోర్డు సీఈవో

## స్థానిక ఎన్నికలకు తెలంగాణ హైకోర్టు బ్రేక్

**మొదటిపేజీ తరువాయి** - **ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన ఏజీ :** న్యాయస్థానంలో విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిందని ఆయన అన్నారు. ఇంటింటికెళ్లి సర్వే చేశారని, ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో బీసీ జనాభా 57.6శాతం ఉన్నట్లుగా తేలిందన్న ఆయన 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు న్యాయస్థానానికి వివరించారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే అసెంబ్లీ తీర్మానం చేసిందని సుదర్శన్? రెడ్డి వాదనలు వినిపించారు.

**జీవో నంబర్9 పై స్టే, మధ్యంతర ఉత్తర్వులు :** మరో న్యాయవాది రవివర్మ హైకోర్టులో తన వాదనలు వినిపిస్తూ రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని తెలిపారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందని వివరించారు. వాదనలు విన్న ధర్మాసనం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది.

**సుప్రీంకోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటాం :** హైకోర్టు నిర్ణయంపై బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు స్పందించారు. ఉన్నత న్యాయస్థానం స్టే ఇవ్వకుండా ఉండేందుకు ఎంతో ప్రయత్నించామని వాకిటి శ్రీహరి అన్నారు. హైకోర్టు స్టే నిర్ణయంతో బీసీల నోటివద్ద ముద్ద లాగేసినట్లు అయ్యిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని వివరించారు. హైకోర్టు కాపీ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి సుప్రీంకోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**ఆ రెండు పార్టీలే అన్యాయం చేస్తున్నాయి :** బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్? ఆమోదించలేదని జూపల్లి కృష్ణారావు అన్నారు. దానికి కారణం బీజేపీనే అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని జూపల్లి విమర్శించారు. ఆ రెండు పార్టీలు కలిసి బీసీలకు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని మరోమంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైకోర్టు కాపీ అందాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు."హైకోర్టు కాపీ అందాక భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం. ప్రభుత్వం తరఫున హైకోర్టులో వాదనలు బలంగా వినిపించాం. స్థానికసంస్థల ఎన్నికలు జరగకపోవడంతో కేంద్ర నిధులు రావడం లేదు. హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. సామాజిక న్యాయం చేయడంలో ఛాంపియన్ కాంగ్రెస్. రాహుల్‌గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తాం".

**ప్రతిపక్షాల నాయకుల స్పందన :** అటు విపక్ష నేతలు ఈ అంశంపై మాట్లాడారు. బీఆర్ఎస్? నేత హరీశ్?రావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల్లాగే 42 శాతం బీసీ రిజర్వేషన్లూ డ్రామా అని విమర్శించారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చట్టం చేయించాలన్నారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ బీసీలపై రేవంత్ రెడ్డిది కపట ప్రేమ అని విమర్శించారు. వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ బీసీల నినాదం ఎత్తుకుందని ఆరోపించారు.

## హైకోర్టు తీర్పు కాపీ రాగానే సుప్రీంకు!

**మొదటిపేజీ తరువాయి** - అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ అంశంపై న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు.గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఈ చారిత్రక నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. అయితే, ప్రతిపక్షాలు దీన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. "ఈ కేసు వేసింది బీఆర్ఎస్ పార్టీనే. బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ఈ కుట్రకు పాల్పడింది" అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తరఫున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించినప్పటికీ, స్టే రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తదుపరి అనుసరించబోయే వ్యూహంపై మంత్రి



శ్రీహరి స్పష్టతనిచ్చారు. హైకోర్టు జారీ చేసిన తీర్పు పూర్తి కాపీ చేతికి అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం, హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయాలా లేదా ఇతర న్యాయపరమైన చర్యలు చేపట్టాలా అనే విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. బీసీల సామాజిక న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఈ రిజర్వేషన్ల అమలు తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.మరోవైపు, జీవో-9పై హైకోర్టు స్టే విధించడం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల్లో ఆందోళనను రేకెత్తించింది. ఈ పరిణామం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడానికి కారణమవుతుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సామాజిక న్యాయానికి సంబంధించిన అంశంగా భావిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని మొదటి నుంచి విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి అడుగుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీసీ సంఘాలు మాత్రం ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ, రిజర్వేషన్ల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నాయి.

## ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి



**మొదటిపేజీ తరువాయి** - చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఢిల్లీలోని రాజ్‌భవన్‌లో సమావేశమైన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.భారత్ సాధిస్తున్న అద్భుతమైన అభివృద్ధిని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించగల సామర్థ్యాన్ని స్టార్మర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "భద్రతా మండలిలో భారత్ తన హక్కుగా పొందాల్సిన స్థానాన్ని దక్కించుకోవడాన్ని మేము చూడాలనుకుంటున్నాం" అని ఆయన అన్నారు. భారత్ శాశ్వత సభ్యత్వానికి ఇప్పటికే అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, రష్యా వంటి దేశాలు మద్దతు తెలుపగా, ఇప్పుడు యూకే కూడా అదే బాటలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.తన భారత పర్యటన ఉద్దేశాన్ని వివరిస్తూ, గత దశాబ్ద కాలంలోనే అతిపెద్ద వాణిజ్య ప్రతినిధి బృందంతో తాను ఇక్కడికి వచ్చినట్లు స్టార్మర్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య భాగస్వామ్యాన్ని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత, ఆవిష్కరణల రంగాల్లో భారత్, యూకేలు ప్రపంచ నాయకులుగా కలిసి నిలుస్తున్నాయని చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా యూకేలో బాలీవుడ్ చిత్రాల నిర్మాణానికి సంబంధించి ఒక ఒప్పందం కుదిరిందని కూడా ఆయన ప్రకటించారు.ఇదే సమయంలో, గాజాలో శాంతి ఒప్పందం మొదటి దశకు చేరుకోవడం పట్ల స్టార్మర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఎంతో ఉపశమనం కలిగించే క్షణమని, ఈ శాంతి ప్రణాళిక పూర్తిస్థాయిలో అమలు కావడానికి యూకే మద్దతుగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

**మొదటిపేజీ తరువాయి** - స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. ఈ పరిణామంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోందని, బీసీలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని, వారి కుట్రలు ఇప్పుడు పటాపంచలయ్యాయని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టినట్లే, ఇప్పుడు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మరో డ్రామాకు తెరతీశారని హరీశ్ రావు ఆరోపించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, 22 నెలలుగా ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్లీలో డ్రామాలు సృష్టిస్తున్నారు తప్ప, అసలు పోరాటం చేయాల్సిన ఢిల్లీలో మౌనంగా ఉన్నారని విమర్శి ంచారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే, దానికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా రేవంత్ రెడ్డి ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ఆయన ప్రశ్నించారు.కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేసేందుకే ప్రభుత్వం తూతూమంత్రంగా జీవో ఇచ్చి చేతులు దులుపుకుందని హరీశ్ రావు ఆరోపించారు. మీకు నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటే, మీ జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలో పోరాటం చేయండి. పార్లమెంటులో ఈ అంశంపై చట్టం చేయించి, దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించండి. అప్పుడే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుంది" అని ఆయన సవాల్ విసిరారు.బీసీల హక్కుల కోసం ఢిల్లీ వేదికగా చేసే పోరాటంలో అఖిలపక్షాలను భాగస్వామ్యం చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి డ్రామాలు ఆపి, బీసీల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హరీశ్ రావు హితవు పలికారు.

# జిల్లాలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం

స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎంపిటిసి, జడ్పీటిసి నామినేషన్ల సందర్భంగా కఠిన పోలీసు బందోబస్తు

నామినేషన్ కేంద్రాల వద్ద నిభందనలు తప్పనిసరి పాటించాలి

ఎన్నికల ప్రశాంత వాతావరణం కోసం బైండోవర్ చర్యలు, చెక్‌పోస్టులు ఏర్పాటు

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు తప్పవు

– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్.



**నిర్మల్:అక్టోబర్ తెలంగాణ సేన న్యూస్. :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఎన్నికల నియమనిబంధనల మేరకు నిర్మల్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తాము. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జిల్లా ప్రజలు, పౌరులు రాజకీయ పార్టీలు అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అన్నారు. ఒకవేళ ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. డయల్ 100 కు లేదా పోలీస్ కంట్రోల్ రూం 8712659555 , వాట్సాప్ నంబర్ 8712659599 కు సమాచారం ఇవ్వాలి అని తెలియజేశారు. గత ఎన్నికలలో కేసుల్లో ఉన్న నేరస్థులను ముందస్తుగా బైండోవర్ చేయడం, సమస్యలు సృష్టించే ట్రబుల్ మాంగర్స్ ను, రౌడీలను, కేడిలను, సస్పెక్ట్ లను ముందస్తు బైండోవర్ చేస్తాం అని, జిల్లాలో ఉన్న ఆయుధాలను ముందస్తుగా స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు.

**జిల్లా ఎస్పీ ప్రధాన సూచనలు:**

**ఎన్నికల కోడ్ అమలు:**

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలవుతుందని, నవంబర్ 11 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.

**ఎలక్షన్ సెల్ ఏర్పాటు:**

జిల్లాలో ప్రత్యేక ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేసి, అనుభవజ్ఞులైన అధికారులను, సిబ్బందిని నియమించినట్టు తెలిపారు. ఈ సెల్ మొత్తం ఎన్నికల సమన్వయ కేంద్రంగా పనిచేస్తుందని చెప్పారు.

**చెక్ పోస్టులు:**

ఏడు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని మరియు ఇప్పటికే జిల్లాలో వ్యాప్తంగా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని,అక్కడ ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.

**బైండ్ ఓవర్ చర్యలు:**

గత ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకొని ఎన్నికల నేరాలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీ షీటర్లను సంబంధిత రెవెన్యూ అధికారుల ముందు బైండ్ ఓవర్ చేయాలని సూచించారు.

**నగదు పరిమితి:**

సరైన ఆధారాలు లేకుండా ?50,000 కంటే ఎక్కువ నగదు వెంట తీసుకువెళ్లరాదని, ఈ నిబంధనను ఉల్లంఘిస్తే నగదు స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.

**సోషల్ మీడియా**

సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఉంచాం, తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టించడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంభందిత వ్యక్తులు, వాట్సప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు.

అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలు మాత్రమే ఉపయోగించాలి. ఊరేగింపులు, ర్యాలీలు కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రేకెత్తించే విధంగా ఉండరాదు. వాహనాలపై లౌడ్‌స్పీకర్ల వినియోగానికి సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరి. ప్రతి వాహనానికి రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీ కలిగి ఉండాలి.నామినేషన్ దాఖలుచేయడానికి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలో మాత్రమే ఊరేగింపులకు అనుమతి ఉంటుంది. కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థి మరియు అర్హులైన సహాయకులకు మాత్రమే ఉంటుంది. అభ్యర్థులు మరియు పార్టీలు చట్టపరమైన నియమాలు పాటించి, శాంతి భద్రతలతో ఎన్నికలు జరగడానికి సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం

రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ధాన్యం సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలి

గన్ని సంచులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉన్నాయి

జిల్లా కలెక్టర్ ఎం. హరిత

ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 9 (తెలంగాణ సేన) :** రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించడమే లక్ష్యమని కలెక్టర్ ఎం. హరిత స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, రవాణా, మార్కెటింగ్, సహకార, ఐకేపీ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2,11,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించా మని, ఈ సీజన్లో దాదాపు 2,70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా గ్రామాల్లో వరి కోతలు మొదలు అయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెంటనే ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే రైతులకు ధాన్యం కేంద్రాలకు ఎలా తరలించాలి? తేమ శాతం వివరాలు తెలిపి టోకెన్లు ఇవ్వాలని ఆదేశించారు. సన్న ధాన్యాన్ని నిర్ధారించి, దాని వివరాలు కొనుగోలు కేంద్రాల బాధ్యులకు ఇవ్వాలని సూచించారు. ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ధాన్యం సేకరణ, రైతుల వివరాల నమోదు ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. ధాన్యం సేకరణ, రవాణా, లారీలు ఇతర ఇబ్బందులు





రాకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ధాన్యాన్ని సేకరించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో 144, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కలిపి మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**అందుబాటులో పరికరాలు**

జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. టార్పాలిన్లు 7592, తూకం వేసే యంత్రాలు 764, ప్యాడీ క్లీనర్లు 731, తేమ శాతం చూసే మెషిన్లు 603, గ్రైన్ కాలిపర్స్ 270 ఇతర యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎం. హరిత

ఏడు జడ్పీటీసీ స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు

ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన



వేములవాడ, అక్టోబర్ 9 (తెలంగాణ సేన) : రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, బోయినిపల్లి, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయాల్లో, రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సెప్టెంబర్ 29 వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా జిల్లాలో మొదటి విడతలో ఏడు జడ్పీటీసీలు స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.

ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. పీఓ, ఏపీఓలకు ఇప్పటికే ఒక విడత శిక్షణ ఇచ్చామని, మరో విడత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.










# బీసీ సంక్షేమ సంఘం మహ్మదాపురం గ్రామ కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వన్నె రాజు, నెదురు రాజశేఖర్



**తెలంగాణ సేన న్యూస్ :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి మండల ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్ ల సమక్షంలో మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నన్నె రాజు, ఉపాధ్యక్షులుగా కరట్లపెల్లి అరవింద్, మురహరి రాంబాబు, పాలడుగుల రాజేందర్, మోటం రాజు, కార్యదర్శులుగా రేగుల రవి, పొన్నం రాంబాబు, ఎద్దు రమేష్ లను ఎన్నుకున్నారు.

# గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ డి ఎల్ పి ఓ






**ముధోల్, 09 అక్టోబర్ (తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్ :మండల కేంద్రంలోని ముధోల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డిఎల్పిఓ లక్ష్మణ్ ఆకస్మికంగా గురువారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి ఈవో అన్వర్ ఆలీని పలు వివరాలను అడిగి సలహాలు, సూచనలను అందజేశారు. పలు కాలనీలో తిరుగుతూ శానిటైజేషన్ చేస్తున్న తీరును పరిశీలించారు. గ్రామంలో ప్రతిరోజు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చే కాలనీలో తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి డంపింగ్ యార్డ్ కు తరలిం చాలన్నారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.

# మనోవేదనతో సిఆర్పిఎఫ్ జవాను ఉరేసుకుని ఆత్మహత్య



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 09 :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన సిఆర్పిఎఫ్ జవాను పెరుమండ్ల రాజ్ కుమార్ (38) కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. కాట్రపల్లి కి చెందిన రాజ్ కుమార్ జార?ండ్ రాష్ట్రంలో సిఆర్పిఎఫ్ లో సీనియర్ జవాన్ ఉద్యోగం చేస్తూ, ఇటీవల దసరా సెలవుల సందర్భంగా స్వగ్రామం కాట్రపల్లి కి వచ్చాడు.గత మూడు రోజుల క్రితం అత్తగారింటికి వెళ్లి భార్యను కలిశాడు.అప్పటి నుండి ఇంటికి వచ్చి మౌనంగా ఉంటూ మానసిక ఆందోళనకు లోనైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం సాయంత్రం సుమారు ఐదు నుంచి ఆరు గంటల మధ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో, ముందుగానే కొనుగోలు చేసిన నైలాన్ తాడుతో ఇంటి టెర్రస్ లోని సీలింగ్ ఫ్యాన్కు ఉరేసుకుని జీవితం ముగించుకున్నాడు. ఆ సమయమూలో అతని భార్య, రెండేళ్ల కుమార్తె శ్రీనిక పుట్టింటిలో ఉండగా తల్లిదండ్రులు పని మీద బయటకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా తలుపు వేసి ఉండడంతో పైకి వెళ్లి టెర్రస్ లో చూడగా ఫ్యానుకు ఉరేసుకొని ఉండడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా గుండెలవిసెల రోదించారు. రాజ్ కుమార్ సూసైడ్ నోట్ రాసి తన కుమార్తె శ్రీనిక తన భార్య వద్ద గాని అత్తమామల వద్ద గాని ఉండవద్దని తన తల్లిదండ్రులు పెంచి పెద్ద చేయాలని స్పష్టంగా పేర్కొనడంతో తన భార్యతో తనకున్న విభేదాలను వెల్లడిస్తుంది.రాజ్ కుమార్ ముందుగా ఒక యువతిని పెళ్లి చేసుకుని విడాకులు తీసుకున్న అనంతరం మళ్లీ రెండో పెళ్లి వరంగల్ జిల్లాకు చెందిన యువతీతో పెళ్లి చేసుకోగా ఆమెతో కూడా విభేదాలు రావడంతో జీవితంపై విరక్తి చెంది ఈ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పలువురు భావిస్తున్నారు. ఈ ఘటనపై రాజ్ కుమార్ తండ్రి బిక్షపతి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన విషయాన్ని సిఆర్పిఎఫ్ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. సూసైడ్ నోట్లో తన పై ఆఫీసర్లు ఎవరెవరికి సమాచారం ఇవ్వాలి అనేది స్పష్టంగా సెల్ నెంబర్లతో సహా రాయడం బట్టి చూస్తే తను చనిపోయిన తన కూతురు, తల్లిదండ్రులు గొప్పగా బ్రతకాలని ఓ వ్యక్తిగా పడిన తపన స్పష్టమవుతుంది. అయితే భార్య భర్తల మధ్య తలెత్తిన విభేదాలతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు.పోలీస్ లు సమగ్ర దర్యాప్తు జరిపితే ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# పోస్టల్ కార్యాలయాన్ని సందర్శించిన రబింద్ర ప్లే స్కూల్ విద్యార్థులు



**ముధోల్, 09 అక్టోబర్ (తెలంగాణ సేన న్యూస్) :** జాతీయ పోస్టల్ దినోత్సవ సందర్భం గా మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ప్లే స్కూల్ విద్యార్థులు గురువారం ముధోల్ పోస్టాఫీసును సందర్శించారు. ఈ సందర్భంగా పోస్టల్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉత్తరాలను ఎలా రాయాలి.. ఎలా పంపాలి, చిరునామా, పిన్ వివరాలపై పోస్టల్ అధికారులు వివరించారు. పోస్ట్ ఆఫీస్ లో జాతీయ పొదుపు పత్రం, కిసాన్ పత్రం ఏటీఎం, ఖాతాలాంటి సర్వీసులతో పాటు సుకన్య సమృద్ధి యోజన, జనరల్ భీమా, పింఛన్ వంటి సేవలను అందిస్తున్నట్లు వివరించారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడారు. భారత తపాల వ్యవస్థ 1764 లో ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ ఇన్చార్జి హేమలత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

శుక్రవారం 10 - 10 - 2025

# ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ పర్యటన చంద్రబాబు సమీక్ష



ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ రాష్ట్ర పర్యటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నెల 16న ఆయన రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ రాష్ట్ర పర్యటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నెల 16న ఆయన రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. గతంలో అమరావతి, విశాఖపట్నం నగరాల్లో జరిగిన ప్రధానమంత్రి కార్యక్రమాలను మించిపోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాని మోదీ పర్యటనలో భాగంగా తొలుత ఆయన శ్రీశైలంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకోనున్నారు. తర్వాత, కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని నన్నూరు గ్రామంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు, అప్పుడు అక్కడ ఆయన ప్రసంగిస్తారు. ఈ సభను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ-2.0 సంస్కరణలకు మద్దతుగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీలో తొలిసారిగా అభినందన తీర్మానం చేసి, జీఎస్టీని అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. దసరా నుంచి దీపావళి వరకు జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా, ప్రధాని ఈ సభను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. సమీక్షలో ముఖ్యమంత్రి అధికారులకు కొన్ని కీలక సూచనలు చేశారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కార్యక్రమం ఏర్పాట్లు మరింత పటిష్టంగా ఉండాలని సూచించారు. సభలో పాల్గొనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ఆహారం వంటి ప్రాథమిక సౌకర్యాలు అందించాలని స్పష్టం చేశారు. అలాగే, సభా ప్రాంగణానికి వెళ్లే రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు, వాహనాల పార్కింగ్ మరియు ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమీక్ష సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, బీసీ జనార్ధన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ చలో బస్‌భవన్.. కేటీఆర్ హౌస్ అరెస్ట్.. కోకాపేటలో భారీగా మోహరించిన పోలీసులు




ఆర్టీసీ చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ 'చలో బస్‌భవన్' కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌నుపోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం తెల్లవారుజామునే కోకాపేటలోని కేటీఆర్ నివాసం వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ 'చలో బస్‌భవన్' కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం తెల్లవారుజామునే కోకాపేటలోని కేటీఆర్ నివాసం వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. తనతోపాటు బీఆర్ఎస్ నాయకుల ఇండ్ల ముందు భారీగా పోలీసుల మోహరింపుపై, ప్రభుత్వం పైన కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన చార్జీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఆర్టీసీ ఎండీ కార్యాలయానికి వెళ్లి ఒక లేక ఇద్దామని పార్టీ పిలుపునిచ్చింది. చార్జీలను వెనక్కి తీసుకోవాలని కోరాలని అనుకున్నాం. ఆర్టీసీ బస్సులు ఎక్కి వెళ్తామంటే తమ ఇంటి ముందు ప్రభుత్వం భారీగా పోలీసులను మోహరించింది. ఒక వ్యక్తిని బస్సు ఎక్కకుండా ఆపడం కోసం ఇంతమంది పోలీసులను పంపారని మండిపడ్డారు. తమను కేటీఆర్‌ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం తెల్లవారుజామునే కోకాపేటలోని కేటీఆర్ నివాసం వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. తనతోపాటు బీఆర్ఎస్ నాయకుల ఇండ్ల ముందు భారీగా పోలీసుల మోహరింపుపై, ప్రభుత్వం పైన కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన చార్జీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఆర్టీసీ ఎండీ కార్యాలయానికి వెళ్లి ఒక లేక ఇద్దామని పార్టీ నియంత్రించడంలో పోలీసులకు ఉన్న ఉత్సాహం హైదరాబాదులో జరుగుతున్న నేరాల అదుపులో చూపిస్తే మంచిదని హితవు పలికారు. ఎన్ని రకాల కుట్రలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను వెనక్కి తీసుకొనే దాకా నిరసన తెలుపుతూనే ఉంటామని, ఇలాంటి పోలీసు నిర్బంధాలు తముకు, బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని స్పష్టం చేశారు.

## డీకే శివకుమార్ ఎంట్రీ... తెరుచుకున్న కన్నడ బిగ్ బాస్ హౌస్

**కాలుష్య ఆరోపణలతో కన్నడ బిగ్‌బాస్ హౌస్‌కు అధికారుల సీల్**

**రంగంలోకి దిగిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్**

**గంటల వ్యవధిలోనే తెరుచుకున్న బిగ్‌బాస్ హౌస్ డోర్లు**




కన్నడ బిగ్‌బాస్ షోకు ఎదురైన పెద్ద అడ్డంకి తొలగిపోయింది. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మంగళవారం సీల్ వేసిన బిగ్‌బాస్ హౌస్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ జోక్యంతో తిరిగి తెరుచుకుంది. దీంతో షో నిర్వాహకులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. బిగ్‌బాస్ షో చిత్రీకరణ జరుగుతున్న బిడదిలోని 'జాలీవుడ్' స్టూడియో నుంచి ప్రతిరోజూ దాదాపు 2.5 లక్షల లీటర్ల శుద్ధి చేయని నీటిని బయటకు వదులుతున్నారని తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు షో నిర్వాహకులకు పలుమార్లు నోటీసులు జారీ చేశారు. అయితే, ఆ నోటీసులను నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో, తహసీల్దారు తేజస్విని నేతృత్వంలోని అధికారుల బృందం మంగళవారం బిగ్‌బాస్ హౌస్‌కు బయటి నుంచి తాళాలు వేసి సీల్ చేసింది. ఈ విషయం కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. స్టూడియోకు మరో అవకాశం ఇవ్వాలని బెంగళూరు సౌత్ జిల్లా డిప్యూటీ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండటంతో పాటు, కన్నడ వినోద పరిశ్రమకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. డీసీఎం ఆదేశాలతో అధికారులు వెంటనే బిగ్‌బాస్ హౌస్‌కు వేసిన సీల్‌ను తొలగించారు. ఈ పరిణామంపై షో వ్యాఖ్యాత కిచ్చా సుదీప్ హర్షం వ్యక్తం చేశారు. సరైన సమయంలో జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించినందుకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు, సహకరించిన అధికారులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ 'కోటా' రాజకీయం 42 శాతం రిజర్వేషన్ల వైఫల్యాన్ని డైవర్ట్ చేసే ప్లాన్



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 'కోటా' రాజకీయం చేస్తున్నది. పరోక్షంగా ఎస్ఈసీ మీద, హైకోర్టు మీద ఒత్తిడి తేవడానికి అధికార పార్టీ ప్రయత్నిస్తున్నదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల కమిషన్, హైకోర్టుపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నంభారీగా నామినేషన్లు వేయాలన్న పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ రాష్ట్రంలో కాంగ్రెస పార్టీ 'కోటా' రాజకీయం చేస్తున్నది. పరోక్షంగా ఎస్ఈసీ మీద, హైకోర్టు మీద ఒత్తిడి తేవడానికి అధికార పార్టీ ప్రయత్నిస్తున్నదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా తమ రాజకీయ లబ్ది కోసం అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించేందుకు, లేదా కోటా పెంచాలనుకున్నాం గానీ న్యాయ వ్యవస్థ వల్లనో, మరొకరివల్లనోఆగిపోయిందనిచెప్పడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని విమర్శిస్తున్నారు. ఇందుకుటీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌బుధవారం చేసినవ్యాఖ్యలేనిదర్శనమని అంటున్నారు. బుధవారంఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం గురువారం స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని చెప్పారు. కాబట్టి గురువారం ఉదయం నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణఉంటుందన్నారు. స్థానికసంస్థలఎన్నికల్లోపోటీ చేయా లనుకునే కాంగ్రెస్‌పార్టీఆశావాహనేతల ంతాగురువారంభారీఎత్తుననామినేషన్లు వేయాలనిమహేశ్‌గౌడ్ పిలుపు నిచ్చారు. డీసీసీఅధ్యక్షులుప్రత్యేకకార్య చరణ అమలుచేసికాంగ్రెస్ శ్రేణులతో నామినేషన్లు వేయించాలని సూచించారు. రిజర్వేషన్లపై మొదటి నుంచీ డ్రామానే..వాస్తవానికి బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ మొదటి నుంచీ డ్రామా ఆడుతున్నదని అందరికీ తెలుసు. మొదట రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో బిల్లులుఆమోదించి గవర్నర్ ద్వారా ఢిల్లీకి పంపిన సంగతి తెలిసిందే. దీనికి బీఆర్ఎస్ సైతం మద్దతు తెలిపింది. ప్రభుత్వం ఆ బిల్లులను ఢిల్లీకి పంపి చేతులు దులుపుకొన్నది. బిల్లుల ఆమోదానికిగానీ, చట్టబద్ధతకల్పించడానికిగానీ, రాజ్యాంగ సవరణ చేయించడానికిగానీ ఎలాంటిప్రయత్నం చేయలేదు. కనీసం రాష్ట్రపతినో, ప్రధానమంత్రినో కలిసిన దాఖలాలు లేవు. ఆ తర్వాత అసెంబ్లీలో మరో బిల్లును పాస్ చేసింది. ప్రస్తుతం అది గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్నది. ఇలా మొదటి బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉండగా, రెండోది గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్నది. ప్రభుత్వం వాటిని ఆమోదింపజేసే ప్రయత్నం చేయకుండా, హడావుడిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో విడుదల చేసింది. అది చెల్లదని ప్రపంచంలో అందరికీ తెలుసని నిపుణులు పేర్కొంటున్నారు. ఏదో కంటితుడుపుగా జీవో జారీ చేసిందని, ఆ చెల్లని జీవో ఆధారంగా నామినేషన్లు వేయమంటున్నదని చెప్తున్నారు. ఇదంతా నాటకమేనని, ఇలా ఏదో జరుగుతున్నట్టు హడావుడి చేసి, 42 శాతం అమలు చేయలేకపోయిన వైఫల్యాన్ని ఇతరుల మీద వేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని విమర్శిస్తున్నారు. వైఫల్యాన్ని ఇతరుల మీదికి నెట్టే కుట్రసాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏదైనా న్యాయవివాదం ఉంటే ఎస్ఈసీ నోటిఫికేషన్ విడుదల చేయదని నిపుణులు చెప్తున్నారు. ఒకవేళ విడుదల చేయాలని భావించినా, ఆ విషయాన్ని నిర్ధారించాల్సింది ఎస్ఈసీ అని గుర్తుచేస్తున్నారు. కానీ గురువారం షెడ్యూల్ విడుదలవుతుందని, పెద్ద ఎత్తున నామినేషన్లు వేయాలని టీపీసీసీ అధ్యక్షుడు పిలుపు ఇవ్వడం దేనికి సంకేతమని అమలుచేసికాంగ్రెస్ శ్రేణులతో నామినేషన్లు వేయించాలని సూచించారు. రిజర్వేషన్లపై మొదటి నుంచీ డ్రామానే..వాస్తవానికి బీసీ ప్రశ్నిస్తున్నారు. ఇది ఎన్నికల సంఘంపై పరోక్షంగా ఒత్తిడి తేవడమేనని స్పష్టం చేస్తున్నారు. అంతేకాదు.. 'భారీగా నామినేషన్లు వచ్చాయి కాబట్టి ఎన్నికలు వాయిదా వేయడం సమంజసం కాదు' అని హైకోర్టుకు విన్నవించడం ద్వారా న్యాయస్థానంపైనా ఒత్తిడి తెస్తారని అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ కోర్టు ప్రతికూలంగా తీర్పు ఇస్తే 'మేం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. అమలు చేసేందుకు ప్రయత్నించాం. ఈ మేరకు నామినేషన్లు కూడా వేయించాం. కానీ కోర్టు వల్ల ఆగిపోయింది. కొందరు అడ్డుకున్నారు' అని చెప్పి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నదని అంటున్నారు.

# పొంగులేటి మహిళా మంత్రులు.. పొన్నం ఇష్యూ ముగియక ముందే కాంగ్రెస్‌లో మరో ముసలం!

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మరో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యల దుమారం సమసిపోక ముందే మరో జిల్లాలో మంత్రుల మధ్య విభేదాలు పొడచూపాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆధిపత్య తీరుపై అదే జిల్లా మంత్రులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని విశ్వసనీయ సమాచారం. వరంగల్ వ్యవహారాల్లో పొంగులేటి అతిజోక్యంగుట్టుచప్పుడు కాకుండా మేడారం పనులకు టెండర్అవమానంగా భావిస్తున్న మంత్రులు సీతక్క, సురేఖ? పొంగులేటి ఆధిపత్యంపై ఫిర్యాదు చేసేందుకు రెడీమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మరో మంత్రి పొన్నం ప్రభాకంచేసిన అనుచిత వ్యాఖ్యల దుమారం సమసిపోక ముందే మరో జిల్లాలో మంత్రుల మధ్య విభేదాలు పొడచూపాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆధిపత్య తీరుపై అదే జిల్లా మంత్రులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని విశ్వసనీయ సమాచారం. ఏకంగా కాంగ్రెసఅధిష్ఠానానికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. రేవంత్ సర్కార్‌కు ఉమ్మడి కరీంనగర్ సెగ చల్లారక ముందే మరో జిల్లా పొగ రాజుకోవడం తలనొప్పిగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిఅదే జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా మంత్రులపై చెలాయించే ఆధిపత్యం తాజాగా పరాకాష్ఠకు చేరిందని తెలుస్తున్నది. దీనికి మేడారం కేంద్రంగా జరిగే పనులే కేంద్ర బిందువుగా మారాయి. మహిళా మంత్రులైన సీతక్క, కొండా సురేఖ 'ఉత్త' నిమిత్త మాత్రులేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తేల్చారా? అని జిల్లా అంతటా చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మేడారం మహాజాతర నేపథ్యంగా జరిగే పనుల విషయంలో మంత్రి పొంగులేటి 'ఇటేటు రమ్మంటే ఇల్లంత నాదే' అన్న చందంగా వ్యవహరిస్తున్నారని మహిళా మంత్రులిద్దరూ రగిలిపోతున్నట్టు సమాచారం. ఇప్పటికే వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఏ ఇద్దరినీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలువనీయకుండా తన ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పొంగులేటి ఆధిపత్యంపై మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. బహిరంగంగానే మంత్రి పొంగులేటి వ్యవహారంపై పలు సందర్భాల్లో ఆయన వ్యాఖ్యానించిన దాఖలాలూ ఉన్నాయి. అసలేంజరిగిందం టే? మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెల నవనిర్మాణం కోసం రూ.71 కోట్ల టెండర్లను ప్రభుత్వం పిలిచింది. దేవాదాయ శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే, ఆదివాసీ బిడ్డ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి అయిన సీతక్కకు కనీస సమాచారం లేకుండానే టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందనే చర్చ సాగుతున్నది. గతనెల 23న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు మేడారం సందర్శించారు. ఆ సమయంలో మేడారంలో చేపట్టనున్న పనులను ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న పొంగులేటి వారానికి ఒకసారి అయినా సమీక్షించాలని సీఎం ఆ సందర్భంగా చెప్పారు. ఆ సమయంలోనే జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు సీతక్క, సురేఖ షాక్‌కు గురయ్యారని, దీనికితోడు అదే సభలో సంబంధిత మంత్రి కొండా సురేఖకు కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అవమాన పరిచారనే ఆరోపణలు వినిపించాయి. వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనే అవకాశం, జిల్లాలో కొంతమంది ప్రజాప్రతినిధులను తమవాళ్లుగా మలుచుకొని రాజకీయాలు చేయడమే కాకుండా, ఆఖరికి మేడారం జాతర నిర్మాణాలపై సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవన్నీ ఒక ఎత్తు అయితే, తాజాగా మేడారం పనుల టెండర్ల ముసుగులో తన సంబంధీకులకు, తన జిల్లా వారికి పనులను కట్టబెడుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలకు బలం చేకూరేలా పనుల కోసం టెండర్లకు వచ్చిన మూడు కంపెనీల్లో రెండు మంత్రి పొంగులేటి సన్నిహితులవని, ఒకటి ఇతరులది కావడంతోనే ఆ మంత్రులను దూరం పెట్టినట్టు ప్రచారం జరుగుతున్నది. ఆ మంత్రి శాఖలో పొంగులేటి పెత్తనం? బీసీ సామాజికవర్గం, మహిళా మంత్రి అయిన కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి పెత్తనం ఏమిటి? అని ఆమెతో సహా పలువురు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు. తన మంత్రిత్వ శాఖలో తనకు తెలియకుండా టెండర్లు పిలవడం ఎంతవరకు న్యాయమని, ఈ విషయంలో ఆమె అధిష్ఠానానికి ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నట్టు ఆమె సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. మాటిమాటికీ ఆడబిడ్డలు అంటూ తమను సంబోధిస్తూనే తమపైనే ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నారని ఆమె తన సన్నిహితులతో వాపోయినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. మేడారం పనులకు టెండర్లు పిలవడం, 'ముఖ్య'నేత ప్రధాన సలహామండలి బాధ్యులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఓ సీనియర్ ఎమ్మెల్యే వ్యాపార భాగస్వామిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన సంస్థకు కేటాయించడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణించిన ఆ మంత్రి అన్ని విషయాలను అధిష్టానం 'నోటీస్'కు చేరవేసే పనిలో నిమగ్నమైనట్టు తెలుస్తున్నది.



# గవర్నర్ ఆమోదం లేకుండా చట్టమెలా?

బీసీలకు 25 శాతం ఉన్న రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలుపకపోతే దానికి చట్టబద్ధత ఎలా వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ప్రశ్నరిజర్వేషన్లు 50% దాటరాదని సుప్రీంకోర్టు చెప్పింది కదా? ఏకసభ్య కమిషన్ నివేదికపై ప్రజల అభ్యంతరాలను ఎందుకు స్వీకరించలేదు? ప్రశ్నలు సంధించిన ధర్మాసనంఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది: ఏజీషెడ్యూల్ మాత్రమే: పిటిషనర్లువిచారణ నేటికి వాయిదా బీసీలకు 25 శాతం ఉన్న రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలుపకపోతే దానికి చట్టబద్ధత ఎలా వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవో 9ని రద్దు చేయాలని కోరుతూ బుట్టెంగారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్, బీసీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించాకే 42 శాతం రిజర్వేషన్ల అమలుతో ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ వికారాబాద్ జిల్లా ధరూర్ గ్రామానికి చెందిన మడివాల మచ్చదేవ రజకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మయ్య, హైదరాబాద్ బాగ్‌లింగంపల్లికి చెందిన న్యాయవాది శాంతప్ప, కులాలతో సంబంధం లేకుండా రైతులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ రైతు సంఘాల సమాఖ్య తదితరులు దాఖలు చేసిన పిటిషన్లు, ఇంప్లీడ్ పిటిషన్లపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌తో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారణ జరిపింది. దాదాపు ఐదు గంటలపాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి. అనంతరం విచారణ గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా పడింది. ప్రశ్నల వర్షం కురిపించిన ధర్మాసనంవిచారణ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వం ముందు పలు ప్రశ్నలను సంధించింది. 'బీసీలకున్న రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును ప్రభుత్వం గత మార్చిలోనే గవర్నర్‌కు పంపినా.. ఇప్పటివరకు ఆమోదం లభించలేదు. సుప్రీంకోర్టు ఇటీవల తమిళనాడు కేసులో వెలువరించిన తీర్పు ప్రకారం మూడు నెలల్లోగా ఆ బిల్లును గవర్నర్ ఆమోదించకపోతే, సదరు బిల్లు ఆమోదం పొందినట్టుగా పరిగణించవచ్చు అన్న ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందా? ఈ క్రమంలో జూలై నెలలో ఆర్డినెన్స్ వెలువరించిందా? గత మార్చి 17న శాసనసభ బిల్లును ఆమోదించిన



తీసుకొచ్చిన సొంత చట్టానికి, సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని అన్నారు. కోర్టు తీర్పుల ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని అన్నారు. షెడ్యూలు ప్రాంతాల్లో ఎస్టీలకు రిజర్వేషన్లను పెంచవచ్చని మినహాయింపు ఇచ్చిందని, ఆ పరిస్థితులు తెలంగాణలో లేవని తెలిపారు. మహారాష్ట్ర రిజర్వేషన్లు కల్పించినపుడు కృష్ణమూర్తి కేసులో చెప్పినట్టుగా ట్రిపుల్ టెస్ట్ చేయకపోవడాన్ని సుప్రీంకోర్టు ఆక్షేపించిందని గుర్తుచేశారు. రిజర్వేషన్లు 50 శాతం దాటినట్లయితే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ వెలువరించకూడదని చెప్పారు. ప్రభుత్వం చెప్పినట్టు కమిషన్ చేయకూడదని, రాజ్యాంగ సంస్థగా అది విధులు నిర్వహించాలని అన్నారు. ఎస్టీలకు మినహాయింపు ఉంది.. బీసీలకు లేదురిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ కోర్టుల నిర్ణయమేనని, వీటిని ప్రభుత్వాలు అతిక్రమించకూడదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అన్నారు. రిజర్వేషన్ల కల్పనకు చట్టం అవసరమని కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని తెలిపారు. రాకేశ్‌కుమార్ కేసులో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరం వంటి వెనుకబడిన రాష్ట్రాలలో ఎస్టీలకు మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. బీసీలకు అలాంటి మినహాయింపు ఏమీ లేదని చెప్పారు. బీసీలకు 1987లో రిజర్వేషన్లను పెంచితే నాటి ఉమ్మడి ఏపీ హైకోర్టు కొట్టేసిందని గుర్తుచేశారు. ఏకసభ్య కమిషన్ నివేదిక గురించి ప్రస్తుతం ప్రజలకు తెలియకుండా నిర్వహించిన సర్వే చెల్లదని అన్నారు. జనాభా ఆధారంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం చెల్లదని, విద్యా, ఉపాధి రంగాలకే వర్తిస్తుందని, ఈ తరహా నిర్ణయాలను గతంలోనే కోర్టులు కొట్టేశాయని గుర్తు చేశారు. చట్టం లేకుండా రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ఈ మేరకు రాజ్యాంగంలోని 243(డీ) అధికరణం స్పష్టం చేస్తున్నదని చెప్పారు. స్సీ, ఎస్టీలకు అన్యాయంబీసీల జనాభా బాగా పెరిగినందున రిజర్వేషన్లు పెంచినట్టు ప్రభుత్వం చెప్తున్నదని, ఎస్సీలు, ఎస్టీల జనాభా కూడా పెరిగిందని, వాళ్లకు రిజర్వేషన్లు పెంచలేదని పిటిషర్ల తరఫు న్యాయవాదులు చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా రిజర్వేషన్లు పెంచకపోవడం వివక్ష కిందకే వస్తుందని అన్నారు. 2024 నాటి బీసీ జనాభా లెకలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెకలను ప్రామాణికంగా తీసుకుని అన్యాయం చేసిందని చెప్పారు. ఈ విషయం జీవో 41లో ఉందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. కమిషన్ రిపోర్టు గుట్టుగానే ఉందిబీసీ రిజర్వేషన్ల పెంపునకు కారణమైన ఏకసభ్య కమిషన్ నివేదిక ఇప్పటికీ గుట్టుగా ఉందని, బహిర్గతం చేయలేదని పిటిషనర్ల న్యాయవాదులు చెప్పారు. ఆ కమిషన్ మార్చిలో నివేదిక సమర్పించగా ప్రభుత్వం ఆమోదించిందని అన్నారు. అతి స్వల్ప కాలంలో కమిషన్ లోతుగా నివేదిక ఇవ్వడం నమ్మశక్యంగా లేదని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ మాత్రమే విడుదలైందని, ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాలేదని, ఒకవేళ నోటిఫికేషన్ జారీ అయినా ట్రిపుల్ టెస్ట్ జరగాల్సిందేనని అన్నారు. బీసీలు 56 శాతం ఉన్నందున రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలన్న కమిషన్ సిఫారసులకు కారణాలు కూడా ఎవరికీ తెలియవని చెప్పారు. బిల్లును అసెంబ్లీ మార్చిలో ఆమోదించిందని, దీనిని గవర్నర్‌కు పంపితే ఇంకా ఆమోదం రాలేదని, అయినా జీవో 9ని జారీ చేసిందని చెప్పారు. గవర్నర్ ఆమోదం పొందిన రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని తెలిపారు. మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ల కేసులో సుప్రీంకోర్టు అదేవిధంగా ఉత్తర్వులు జారీచేసిందని గుర్తుచేశారు. మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం మించరాదని చెప్పారు. మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరణకోర్టు సమయం దాటాక సుమారు 5 గంటలప్పుడు అడ్వకేట్ జనరల్ కల్పించుకుంటూ.. విచారణను గురువారానికి వాయిదా వేయాలని కోరారు. దీనిపై పిటిషనర్ న్యాయవాది జోక్యం చేసుకుని ఈలోగా ఎన్నికల నోటిఫికేషన్ రావచ్చునని, మధ్యంతర ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. ఇప్పటికే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడి ఉండవచ్చునని, ఎన్నికల షెడ్యూల్ ఇదివరకే జారీ అయ్యిందని, నోటిఫికేషన్ ఈరోజు రాకపోయి ఉంటే రేపు రావచ్చునని చెప్పారు. అయితే ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులను వెలువరించకుండానే ధర్మాసనం విచారణను

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

శుక్రవారం 10 - 10 - 2025

# ఎముకల నుంచి టక్ టక్‌మని శబ్దం వస్తుందా.. ఇదే కారణం.. ఈ ఫుడ్స్ మానేయకుంటే డేంజరే!



కూర్చున్నా, లేచినా కాస్త కదిలినా ఒంట్లోని ఎముకల నుంచి టక్ టక్ మనే క్రాక్ అవుతున్న శబ్దం వస్తుంటుంది. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటుంటారు. కానీ ఇది త్వరలోనే మీరు అనారోగ్యం బారిన పడబోతున్నారని తెలిపే సంకేతం. ఒంట్లో వాతం ఎక్కువైతే ఎముకల నుంచి ఇలాంటి శబ్దం వస్తుంటుంది. అంతేకాదు అధిక వాతం వల్ల కలిగే సమస్యలు, అవి కీళ్ళ నొప్పులు, ఎముకల రాపిడి వంటివి, రోజువారీ జీవితాన్ని ఇబ్బందికరం చేస్తాయి. ఇలాంటి సమస్యలున్న వారు రాత్రి భోజనాన్ని త్వరగా పూర్తి చేయడం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుంది. ఈ అలవాటు శరీరానికి ఆహారాన్ని సరిగా జీర్ణం చేసుకునేందుకు తగిన సమయాన్ని అందిస్తుంది. వాతం ఉన్నవారు రాత్రి భోజనాన్ని ముందుగానే చేయడం మంచిది. ఇది జీర్ణవ్యవస్థకు ఆహారాన్ని సమర్థవంతంగా జీర్ణం చేసేందుకు తగిన సమయాన్ని ఇస్తుంది. కడుపులో ఆహారం చేరడం, జీర్ణం కావడం, పోషకాలను శోషించడం వంటి ప్రక్రియలను సులభతరం చేస్తుంది. అలాగే, రాత్రి భోజనం తర్వాత మరుసటి రోజు ఉదయం అల్పాహారం వరకు ఎక్కువ సమయం లభించడం వల్ల జీర్ణవ్యవస్థ స్వీయ-మరమ్మత్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు తగ్గి, శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

### నిద్ర నాణ్యతలో మెరుగుదల

రాత్రి త్వరగా భోజనం చేయడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. భోజనం, నిద్ర మధ్య కనీసం మూడు గంటల వ్యవధి ఉండటం వల్ల శరీరం ఆహారాన్ని జీర్ణం చేసుకుని విశ్రాంతి స్థితిలోకి వెళ్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, జీర్ణ ప్రక్రియ నిద్రను భంగం చేసి, నిద్రలేమి సమస్యను తెచ్చిపెడుతుంది. కాబట్టి, గాఢ నిద్ర కోసం రాత్రి భోజనాన్ని సాయంత్రం 7 లేదా 8 గంటలలోపు పూర్తి చేయడం మంచిది.

### వాత సమస్యలు

శరీరంలో వాతం అధికంగా ఉన్నప్పుడు కీళ్ళ నొప్పులు, ఎముకల నుండి శబ్దాలు, మోకాళ్ళలో జిగురు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలు ఎముకల రాపిడికి దారితీసి తీవ్ర నొప్పిని కలిగిస్తాయి. అధిక వాతం వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి సహజమైన చిట్కా ఒకటి ఉంది, దీనిని 15 రోజుల పాటు క్రమం తప్పకుండా అనుసరిస్తే గణనీయమైన ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### కడుపు ఉబ్బరం

వాతం జీర్ణవ్యవస్థలో చిక్కుకోవడం వల్ల కడుపు ఉబ్బరం ఏర్పడుతుంది. ఇది కడుపులో బరువుగా, ఉబ్బిన భావనను కలిగిస్తుంది. కొన్ని సందర్భాల్లో, కడుపు పరిమాణం పెరిగినట్లు కనిపిస్తుంది, దీనిని డిస్టెన్షన్ అంటారు. ఇది ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ (%×దీూ%) వంటి జీర్ణ సమస్యల వల్ల తీవ్రమవుతుంది.

### వాత నొప్పులకు సహజ చిట్కా

సొంఠి 50 గ్రాములు, మెంతులు 50 గ్రాములు, వాము 50 గ్రాములు తీసుకుని, వీటిని కలిపి మెత్తని పొడిగా చేయాలి. ఈ పొడిని రోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక టీస్పూన్ కలిపి తాగాలి. రుచి కోసం కొద్దిగా తేనె లేదా బెల్లం పొడి జోడించవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు బెల్లం జోడించకుండా, తేనెను మితంగా ఉపయోగించడం లేదా సాదా పొడిని తీసుకోవడం మంచిది. ఈ చిట్కా కీళ్ళ నొప్పులు, వాత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### వాతం పెంచే ఆహారాలు

### అధిక ఫైబర్ ఆహారాలు

బీన్స్, బ్రోకలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్, ఆస్పరాగస్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి అధిక ఫైబర్ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. ఇవి రాఫినోస్ అనే కాంప్లెక్స్ షుగర్‌ను కలిగి ఉంటాయి, ఇది చిన్న ప్రేగులలో జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా విచ్ఛిన్నమవుతుంది, ఫలితంగా హైడ్రోజన్, కార్బన్ డయాక్సైడ్, మీథేన్ వాయువులు ఏర్పడతాయి.

### లాక్టోస్ కలిగిన ఆహారాలు

పాలు, జున్ను, ఐస్‌క్రీమ్ వంటి డైరీ ఉత్పత్తులలో లాక్టోస్ ఉంటుంది. లాక్టేస్ ఎంజైమ్ లోపం ఉన్నవారిలో (లాక్టోస్ అసహనం) ఈ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. లాక్టోస్ జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా ఫెర్మెంట్ అవుతుంది, దీనివల్ల వాతం ఏర్పడుతుంది.

### ఫ్రక్టోస్, సార్బిటాల్ కలిగిన ఆహారాలు

ఆపిల్, పీచ్, బనానా, రైసిన్స్ వంటి పండ్లలో ఫ్రక్టోస్, సార్బిటాల్ అనే సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి కొందరిలో జీర్ణం కాక వాతాన్ని పెంచుతాయి. సార్బిటాల్ చక్కెర రహిత గమ్, క్యాండీలలో కూడా ఉంటుంది, ఇది పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతుంది.

### కార్బోనేటెడ్ పానీయాలు

సోడా, బీర్, స్పార్క్లింగ్ వాటర్ వంటి కార్బోనేటెడ్ పానీయాలు గాలిని జీర్ణవ్యవస్థలోకి పంపుతాయి, దీనివల్ల త్రేన్పులు, ఉబ్బరం పెరుగుతాయి. ఈ పానీయాలు అధిక గాలిని మింగడానికి కూడా కారణమవుతాయి.

### గ్లూటెన్ కలిగిన ఆహారాలు

గోధుమలు, బార్లీ, రై వంటి గ్లూటెన్ కలిగిన ధాన్యాలు సెలియాక్ వ్యాధి లేదా గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్నవారిలో వాతాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలు జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతాయి.

# ఉదయం పరగడుపున ఈ నీళ్లు తాగితే బరువు తొందరగా తగ్గుతారు..!



నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి శరీరంలో ఉన్న కొవ్వు, విష పదార్థాలను త్వరగా కరిగించడంలో సహాయపడతాయి. మరోవైపు తేనె తాగితే శరీరం వెంటనే శక్తివంతం అవుతుంది. ఈ రెండు పదార్థాలు కలిపి తాగడం వల్ల జీవక్రియలు వేగంగా జరిగి శరీరంలోని వాడిన కేలరీలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం, తేనె కలిపి తాగడం ప్రారంభిస్తే.. వారు త్వరగా ఫలితాలు గమనిస్తారు. ఇది రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, శరీరంలో చెడు కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఈ నీరు తీసుకుంటే.. శరీరంలో ఉన్న అన్ని విష పదార్థాలు బయటకు వెళ్ళిపోతాయి. దీని వల్ల శరీరం శుభ్రంగా ఉంటూ.. ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి వేడి నీటిలో నిమ్మరసం, తేనె కలిపి తాగడం కూడా చాలా ప్రయోజనకరమైనది. వేడి నీటిలో ఈ రెండు పదార్థాలను కలిపి తాగడం వల్ల జీవక్రియ వేగంగా పెరుగుతుంది. ఇది శరీరంలో శక్తిని పెంచుతుంది. అలాగే వేడి నీటిలో కలిపి తాగడం వల్ల డీటాక్స్ విధానం మరింత బాగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని విష పదార్థాలను తొలగించి.. శరీరాన్ని శుభ్రంగా ఉంచుతుంది. నిమ్మ తేనె నీటిని ఏ సమయమైనా తాగవచ్చు. అయితే ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. ఉదయం తీసుకున్నప్పుడు శరీరంలో డిటాక్స్ విధానం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. అలాగే ఈ నీరు మధ్యాహ్నం లేదా రాత్రి కూడా తాగవచ్చు. ఇది శరీరానికి శక్తినిస్తుంది.. రాత్రిపూట ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి నిద్ర పట్టేలా చేస్తుంది. నిమ్మ తేనె నీరు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైనది అయినప్పటికీ.. దాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ సమస్యలు ఏర్పడవచ్చు. కాబట్టి దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. రోజులో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే ఈ నీరు తాగడం సరిపోతుంది.

# కంటి ఆరోగ్యం కోసం ఖచ్చితంగా ఈ పండ్లు తినాల్సిందే




కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన పండ్లు జుట్టు, చర్మం వంటి వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన పోషకాలను అందించడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరుస్తాయి. కంటి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడే పండ్లను తీసుకోవడం ద్వారా మీరు మీ కంటి ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చు. అలాంటి కొన్ని పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మామిడి పండ్లలో ఉండే బీటా కెరోటిన్ వల్ల అది శరీరంలో విటమిన్ ఏగా మారుతుంది. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీని వల్ల కంటి వెలుగు మెరుగుపడుతుంది. మామిడి పండ్లు తింటే రేచీకటి సమస్యలు, కంటి కురులు తగ్గిపోతాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయపడతాయి. బొప్పాయిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ, బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి బాగా ఉపయోగపడతాయి. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడే ప్రక్రియలను ప్రోత్సహిస్తాయి. బొప్పాయి తినడం వల్ల కంటి సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. అలాగే కంటి వెలుగును పెంచడంలో కూడా సహాయపడతాయి. కివీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ కంటిలోని రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కివీ పండ్లు కంటిలోని రక్త ప్రసరణను పెంచి.. కంటి సమస్యలు దూరం చేయడంలో సహాయపడతాయి. కివీ తినడం ద్వారా కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నేరేడు పండ్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండ్లు కంటి సంబంధిత సమస్యలను తగ్గించడంలో, దృష్టి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలు అధికంగా నీటిని కలిగి ఉంటాయి. ఈ పండ్లు కంటిని హైడ్రేటెడ్‌గా ఉంచటంలో కీలకమైనవి. పుచ్చకాయలు తింటే కంటి సమస్యలు తగ్గిపోతాయి. ఇవి పొడి కన్నుల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అరటి పండ్లలో విటమిన్ ఏ, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి పండ్లు కంటి న్యూట్రియంట్స్‌ని పునరుద్ధరించడంలో సహాయపడతాయి. ఇవి కంటి సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ రుచికరమైన పండు.. ఇది విటమిన్ సి పుష్కలంగా కలిగి ఉంటుంది. ఈ పండులోని పోషకాలు కంటి ఆరోగ్యాన్ని పటిష్టం చేస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల కంటి వెలుగు పెరిగి కంటి సమస్యలు తగ్గిపోతాయి. సీతాఫలం ఎంతో రుచికరమైన పండు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. సీతాఫలం కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించే పోషకాలను అందిస్తుంది. సిట్రస్ పండ్లు కూడా కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనవి. నారింజ, నిమ్మ, జామ, ద్రాక్ష వంటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడటంలో, దృష్టి సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. సిట్రస్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కంటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి ఆరోగ్యం నిరంతరం కాపాడుకోవాలి. అందుకు సరైన ఆహారం, ముఖ్యంగా పండ్లు తీసుకోవడం చాలా అవసరం. మామిడి, బొప్పాయి, కివీ, నేరేడు, పుచ్చకాయలు వంటి పండ్లను ఆహారంలో చేర్చుకుంటే కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఈ పండ్లను ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా కంటి సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి.

# ఫ్రిజ్ లో నిల్వ చేసిన మాంసాన్ని తింటున్నారా అయితే ఇది మీ కోసమే



ఫ్రిజ్ నుండి తీసిన మాంసాన్ని సరైన ఉష్ణోగ్రతలో ఉంచకపోతే.. అందులోని బ్యాక్టీరియా అనుకూల పరిస్థితుల్లో వేగంగా పెరుగుతుంది. చూడటానికి మాంసం తాజాగా అనిపించినప్పటికీ అది విషపూరితమయ్యే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి మాంసాన్ని తరచుగా వేడిగా లేదా చల్లగా ఉంచడం చాలా ముఖ్యం. ఫ్రిజ్ నుండి మాంసాన్ని బయటకు తీసినప్పుడు, దాని పైభాగం త్వరగా చల్లదనాన్ని కోల్పోతుంది.. అయితే లోపలి భాగం ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఇది వండే సమయంలో రుచిలో మార్పులకు దారితీయవచ్చు. దీనివల్ల కొన్ని భాగాలు బాగా ఉడికి మరికొన్ని భాగాలు సరిగా ఉడకకపోవచ్చు. ఫ్రిజ్‌లో ఉంచిన మాంసాన్ని వండేటప్పుడు ఒకేసారి అధిక వేడితో కాకుండా.. అన్ని భాగాలు పూర్తిగా ఉడికేలా చూడాలి. మాంసం సరిగ్గా ఉడకడానికి ముందుగా ఉష్ణోగ్రతను క్రమంగా పెంచాలి. ఫ్రిజ్‌లో మాంసం నిర్దిష్ట ఉష్ణోగ్రత వద్ద ఉండాలి. సాధారణంగా 4 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలో ఉంచడం ఉత్తమం. ఈ ఉష్ణోగ్రత బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది. ఫ్రిజ్‌లో మాంసాన్ని కింద ఉండే అరలో ఉంచడం వల్ల అది ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఫ్రిజ్ నుండి మాంసాన్ని తీసిన తర్వాత కాసేపు చల్లటి నీటిలో ఉంచడం మంచిది. ఈ ప్రక్రియ మాంసం చల్లగా ఉండటానికి, బ్యాక్టీరియా పెరిగే అవకాశాలను తగ్గించడానికి సహాయపడుతుంది. నీటిలో ఉంచిన తర్వాత దానిని వేడి లేదా చల్లగా ఉంచి వండటానికి ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని ఎక్కువ రోజులు ఉంచితే పాడైపోతుంది. కాబట్టి వాడే ముందు అది మంచిగా ఉందో లేదో బాగా చూసుకోవాలి. ఏమైనా తేడా అనిపిస్తే తినకూడదు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని వండేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుపెట్టుకుంటే ఆరోగ్యం పాడవకుండా ఉంటుంది. మాంసంలో బ్యాక్టీరియా తొందరగా పెరుగుతుంది, దానివల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ఛాన్స్ ఉంది, రుచి కూడా మారిపోతుంది. అందుకే మాంసాన్ని సరైన చల్లదనంలో ఉంచాలి, బాగా ఉడికించాలి. ఇలా చేస్తేనే మంచిగా, రుచిగా ఉంటుంది.

# జుట్టు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా..? ఇలా చేయండి.. మంచి రిజల్ట్ ఉంటుంది..!



ప్రతి ఒక్కరికీ మంచిగా, ఒత్తుగా జుట్టు ఉండాలని ఉంటుంది. కానీ ఇప్పుడున్న లైఫ్‌స్టైల్, సరైన తిండి తినకపోవడం, టెన్షన్ల వల్ల చాలా మందికి జుట్టు సమస్యలు వస్తున్నాయి. కొందరికైతే చిన్న వయసులోనే జుట్టు ఊడటం, తెల్లబడటం జరుగుతోంది. దీనికి మంచి పరిష్కారం మందార పువ్వు. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంచుతుంది. చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం, తెల్లగా మారడం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలు వస్తాయి. మందార పువ్వులో ఉండే విటమిన్లు, అమైనో ఆమ్లాలు, పోషకాలు జుట్టును బలంగా చేయడానికి, పెరగడానికి సహాయపడతాయి. మందార పువ్వు జుట్టు మొదళ్లను గట్టిగా చేసి వాటికి రక్షణ ఇస్తుంది. దీనిలో ఉండే పోషకాలు జుట్టుకు కావలసిన ప్రోటీన్ ను అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మందార పువ్వు చుండ్రును తగ్గించడంలో కూడా బాగా పని చేస్తుంది. చుండ్రు వల్ల తల దురదగా ఉండటం, జుట్టు పాడవడం జరుగుతుంది. మందార పువ్వు ఈ సమస్యను తగ్గించి తలని శుభ్రంగా ఉంచుతుంది. ఇది జుట్టుకు చాలా మంచిది. కొన్ని మందార పువ్వులు తీసుకొని మెత్తగా రుబ్బి రసం తీయాలి. ఈ రసంలో కొంచెం పెరుగు, కొద్దిగా కాఫీ పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 45 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు బలంగా మారుతుంది.. తెల్ల జుట్టు కూడా నల్లగా మారే అవకాశం ఉంది. మందార పువ్వులు, ఆకులు నీటిలో వేసి మరిగించాలి. ఆ నీరు చల్లారిన తర్వాత జుట్టు కడగడానికి ఉపయోగించాలి. ఇలా చేస్తే జుట్టు శుభ్రంగా ఉంటుంది, చుండ్రు సమస్యలు తగ్గుతాయి. మందార పువ్వులో ఉండే పోషకాలు, ముఖ్యంగా విటమిన్ సి, అమైనో ఆమ్లాలు జుట్టు బాగా పెరగడానికి సహాయపడతాయి. ఇవి జుట్టును బలంగా చేసి దాని కుదుళ్లను గట్టిపరుస్తాయి. జుట్టు లోపలి నుండి ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వులోని పోషకాలు చాలా ముఖ్యం. జుట్టు సమస్యలు వచ్చినప్పుడు మందార పువ్వు ఒక మంచి, సహజమైన పరిష్కారం. ఇది జుట్టును బలంగా చేయడమే కాకుండా చుండ్రును కూడా తగ్గిస్తుంది. జుట్టు పెరగడానికి, ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వు ఒక అద్భుతమైన సహజ చిట్కా. మందార పువ్వు జుట్టు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైన సహజమైన మందు. మంచి ఆహారం తీసుకుంటూ మందార పువ్వును వాడితే జుట్టు బలంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జుట్టు పెరగడానికి, చుండ్రు తగ్గడానికి, జుట్టు శుభ్రంగా ఉండటానికి బాగా సహాయపడుతుంది. మందార పువ్వు జుట్టుకు చాలా మంచిదైనా.. మొదటిసారి వాడేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. కొందరికి ఇది పడకపోవచ్చు, దురదలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి జుట్టు మొత్తానికి పెట్టే ముందు కొంచెం చర్మం మీద రాసి చూడాలి. ఏ ఇబ్బంది లేకపోతేనే వాడాలి.

# పొడవైన జుట్టు సీక్రెట రోజ్ వాటర్ ఇలా రాస్తే ఒక్క వెంట్రుక కూడా రాలదు  జుట్టు పెరుగుతూనే ఉంటుంది



ఇప్పటి వరకు మీరు రోజ్ వాటర్‌ని చర్మ సౌందర్యం కోసం మాత్రమే వాడి ఉంటారు. కానీ.. రోజ్ వాటర్‌ని కేశ సౌందర్యం కోసం వాడుకోవచ్చునని మీకు తెలుసా..? రోజ్ వాటర్ లో కొన్ని పదార్థాలను కలిపి రాస్తే కచ్చితంగా జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ వాడితే జుట్టు రాలడం సమస్యకు కూడా పరిష్కారం దొరుకుతుందని చెబుతున్నారు. అయితే, జుట్టు సంరక్షణ కోసం రోజ్ వాటర్‌ని ఎలా వాడాలో ఇక్కడ తెలుసుకుందాం... రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, బి3, సి , విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. జుట్టుకు రోజ్ వాటర్ అప్లై చేయటం వల్ల సహజ మెరుపును అందిస్తుంది. వెంట్రుకలను మృదువుగా చేస్తుంది. జుట్టు రాలడాన్ని అరికట్టి, జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. రోజ్ వాటర్ కుదుళ్ల ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని టైట్‌గా మారుస్తుంది. అధిక నూనెను గ్రహించేస్తుంది. అంతేకాదు రోజ్ వాటర్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది కుదుళ్ల దురదను తగ్గించేస్తుంది. చుండ్రుతో చికాకు కూడా ఉండదు. రోజ్ వాటర్ జుట్టుకు ఉపయోగించడం వల్ల సోరియాసిస్, ఎగ్జిమా వంటి సమస్య కూడా తగ్గుతుంది. జుట్టు రాలే సమస్యను కూడా రోజ్ వాటర్ తగ్గిస్తుంది. ఇందులో కుదుళ్ల ఆరోగ్యానికి తోడ్పడే గుణాలు ఉంటాయి. రోజ్ వాటర్‌ని తలకు అప్లై చేయటం వల్ల ఇది తల చర్మాన్ని శుభ్రపరిస్తుంది. జుట్టుకు తగిన తేమను అందిస్తుంది. ఇందుకోసం తలచర్మానికి రోజ్‌వాటర్ నేరుగా అప్లై చేయవచ్చు అంటున్నారు నిపుణులు. తలంతటికీ రోజ్ వాటర్ అప్లై చేసిన తరువాత రెండు, మూడు నిమిషాల పాటు నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల తలలో రక్త ప్రసరణను మెరుగుపరచి జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తుంది. తలను కిందికి వంచి రోజ్ వాటర్‌తో తలచర్మాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల రక్తప్రసరణను వేగంగా పెంచుతుంది. ఇందుకోసం మీ తలకు సరిపడా రోజ్ వాటర్, ఆలివ్ ఆయిల్ లేదంటే కొబ్బరినూనె కలిపి హెయిర్ మాస్క్‌గా అప్లై చేసుకోవాలి. స్మూత్‌గా మాసాజ్ చేసుకుని 30 నిమిషాల పాటు అలా వదిలేయండి. ఆ తరువాత తేలిక పాటి షాంపూతో తలస్నానం చేసుకోవాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే మీ జుట్టు మృదువుగా మెరిసేలా చేస్తుంది.

# పాలబువ్వ మీకూ ఇష్టమా..? ఇకపై తినే ముందు ఈ విషయం గుర్తుంచుకోండి..



మిల్క్ రైస్  మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. ఆరోగ్యం బాగోలేనప్పుడు మాత్రమే చాలా మందికి పాలు తాగే అలవాటు ఉంటుంది. కానీ మీరు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏమంటే.. మరిదేనిలోనూ లభించనంత పోషకాలు పాలల్లో మాత్రమే లభిస్తాయి. మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. పాలు, అన్నం మిక్స్ చేసిన ఆహారం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. ఎందుకంటే పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలపరుస్తాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. బియ్యంలో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శక్తికి మూలం. ఈ రెండింటినీ కలిపి తింటే, అవి మన శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి.

### పాలు, అన్నం కలిగి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

సాధారణంగా పాలు, అన్నం శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఉదయం పూట వీటిని తీసుకోవడం వల్ల రోజంతటికి అవసరమైన శక్తి లభిస్తుంది. అదనంగా పాలు, అన్నం సులభంగా జీర్ణమవుతాయి. పాలు తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు లేకపోతే రోజూ తీసుకోవచ్చు. పాలు, అన్నం కలిపి తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే ధోరణిని కూడా తగ్గిస్తుంది.

### కొత్త బాస్ ఎవరో తెలుసా..?

### ఎవరికి మంచిది కాదు?

పాలు తాగేటప్పుడు జీర్ణ సమస్యలు ఎదుర్కొనే వారు భోజనంలో పాలు, అన్నం కలిపి తినకూడదు. ఒకవేళ తినాల్సి వస్తే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది. పాలు, అన్నం.. అధిక కేలరీలు కలిగిన ఆహారాలు. ఇవి బరువు పెరగడానికి కారణమవుతాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి దీన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాల్ కలిపిన అన్నం తీసుకునే ముందు మీ శారీరక స్థితి, ఆహారాన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరమైతే వైద్య సలహా తీసుకోవాలి.


**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# నెఫ్రోప్లస్ 500 క్లినిక్స్





దయాలసిస్ కేంద్రాల నిర్వహణ సంస్థ నెఫ్రోప్లస్ దూకుడు పెంచింది. భారత్‌తోపాటు నేపాల్, ఫిలిప్పీన్స్, ఉజ్బేకిస్తాన్‌లలో తన క్లినిక్స్‌ల సంఖ్యను 500కి పెంచుకున్నట్టు తాజాగా ప్రకటించింది. దయాలసిస్ కేంద్రాల నిర్వహణ సంస్థ నెఫ్రోప్లస్ దూకుడు పెంచింది. భారత్‌తోపాటు నేపాల్, ఫిలిప్పీన్స్, ఉజ్బేకిస్తాన్‌లలో తన క్లినిక్స్‌ల సంఖ్యను 500కి పెంచుకున్నట్టు తాజాగా ప్రకటించింది. 2010లో తన తొలి క్లినిక్‌ను ప్రారంభించిన సంస్థ..కేవలం 15 ఏండ్లలోనే ఈ కీలక మైలురాయికి చేరుకోవడం విశేషం. ప్రస్తుతం ఈ నాలుగు దేశాల్లో ప్రతియేటా 33 వేలకు పైగా రోగులకు దయాలసిస్ నిర్వహిస్తున్నది. నిధుల సేకరణకోసం సంస్థ ఐపీవోకి రావడానికి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ఇటీవల దరఖాస్తు చేసుకున్నది.ఇందుకు సంబంధించి సెబీ ఇప్పటి వరకు అనుమతినివ్వలేదు. దేశవ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నగరాల్లో 125 క్లినిక్‌లను నిర్వహిస్తున్న సంస్థ..218 క్లినిక్స్‌లను తృతీయ శ్రేణి నగరాల్లో ఏర్పాటు చేసింది. 1,642 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన సంస్థ132 దయాలసిస్ టెక్నిషన్లకు శిక్షణ కూడా ఇస్తున్నది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.755.81 కోట్ల ఆదాయంపై రూ.67.1 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఐపీవో ద్వారా సేకరించనున్న నిధుల్లో రూ.129 కోట్లను 167 నూతన దయాలసిస్ సెంటర్లను నెలకొల్పడానికి వినియోగించనున్నట్టు ప్రకటించింది.ఇంకా చదవల్సిన వార్తలుఎస్ఈఐఎల్ ఎనర్జీకి గోల్డెన్ పీకాక్ అవార్డుహైదరాబాద్, అక్టోబర్ 8: దేశంతో విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ మరో ప్రతిష్ఠాత్మక అవార్డును సొంతం చేసుకున్నది. ప్రస్తుత సంవత్సరానికిగాను కార్పొరేట్ గవర్నెన్స్‌లో గోల్డెన్ పీకాక్ అవార్డు వరించింది. కార్పొరేట్ గవర్నెన్స్‌లో సంస్థ మెరుగైన ప్రమాణాలు పాటించినందుకుగాను ఈ అవార్డు లభించిందని కంపెనీ సీఈవో జన్మేజయ మహాపాత్ర తెలిపారు. ఈ అవార్డును ఇటీవల లండన్‌లో జరిగిన ఐవోడీ ఇండియా 2025 వార్షిక సమావేశంలో ఆయన అందుకున్నారు.

# గోల్డ్ లోన్ల జోరు.. 2026 నాటికి రూ.15లక్షల కోట్లకు మించి..!



2026 మార్చి నాటికి రూ.15లక్షల కోట్లను అధిగమిస్తుందని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అంచనా వేసింది. గత కొన్ని నెలలుగా బంగారం ధరలు స్థిరంగా పెరగడం, అన్ని సమయాలలో గరిష్ట స్థాయికి చేరుకోవడం వేగవంతమైన వృద్ధికి కారణం. 2026 మార్చి నాటికి రూ.15లక్షల కోట్లను అధిగమిస్తుందని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అంచనా వేసింది. గత కొన్ని నెలలుగా బంగారం ధరలు స్థిరంగా పెరగడం, అన్ని సమయాలలో గరిష్ట స్థాయికి చేరుకోవడం వేగవంతమైన వృద్ధికి కారణం. ఐసీఆర్ఏ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కో-గ్రూప్ హెడ్ (ఫైనాన్షియల్ సెక్టార్ రేటింగ్స్) ఏఎం కార్తీక్ మాట్లాడుతూ.. వ్యవస్థీకృత గోల్డ్ లోన్ మార్కెట్ పరిమాణం 2027 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.18 లక్షల కోట్లకు పెరగవచ్చని పేర్కొన్నారు. నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ బంగారు రుణ పోర్ట్‌ఫోలియో 30 నుంచి 35శాతానికి పెరగవచ్చని నివేదిక తెలిపింది.భారీగా పలుకుతున్న బంగారం ధరలు, అన్‌సెక్యూర్డ్ రుణ ఉత్పత్తుల్లో నెమ్మదిగా వృద్ధి చెందడం దీనికి కారణం. ఇవి సాధారణంగా ఒకే రుణగ్రహీత విభాగాన్ని లక్ష్యంగా చేసుకుంటాయి. ఈ రంగంలో అనేక కంపెనీల వైవిధ్యీకరణ, దేశంలో అందుబాటులో ఉన్న పెద్ద మొత్తంలో ఉచిత బంగారం నిల్వలు ఈ వృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడతాయని కార్తీక్ అన్నారు. ప్రధానంగా బంగారం ధరలు పెరగడం వల్ల వృద్ధి జరిగినప్పటికీ.. 2020-2025 ఆర్థిక సంవత్సరంలో పూచీకత్తుగా ఉంచుకున్న బంగారం టన్నులు 1.7 శాతం కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (%జూా+=%) వద్ద స్వల్పంగా పెరిగాయి. ఈ కాలంలో సగటు రుణ పరిమాణాలు రెండింతలయ్యాయి. 24-25 ఆర్థిక సంవత్సరంలో బంగారు రుణాలు సుమారు 26శాతం సీఏజీఆర్ వద్ద విస్తరించి.. మార్చి 2025 నాటికి 11.8 ట్రిలియన్లకు చేరుకున్నాయి.బ్యాంకులు ఎన్‌బీఎఫ్‌సీల కంటే కొంచెం వేగంగా వృద్ధిని నమోదు చేశాయి. ఇది మొత్తం వ్యవస్థీకృత మార్కెట్‌లో తర్వాతి వాటాలో తగ్గుదలకు దారితీసింది. మార్చి 2025 నాటికి బ్యాంకులు మొత్తం వ్యవస్థీకృత బంగారు రుణ మార్కెట్‌లో సుమారు 82 శాతం వాటాను కలిగి ఉండగా, మిగిలిన 18 శాతాన్ని ఎన్‌బీఎఫ్‌సీలు కలిగి ఉన్నాయని నివేదిక చెప్పింది. ఎన్‌బీఎఫ్‌సీల వాటా మార్చి 2021లో 22 శాతం నుంచి 2025లో ఇప్పుడు 22 శాతానికి తగ్గింది. ఇది ఈ రంగంలో బ్యాంకుల బలపడుతున్నట్లుగా చూపిస్తుందని నివేదిక పేర్కొంది. జూన్ 2025 నాటికి నిర్వహణలో ఉన్న మొత్తం ఎన్‌బీఎఫ్‌సీ బంగారు రుణ ఆస్తులు (%ూఖవీ%) 2.4 ట్రిలియన్లుగా ఉన్నాయని ఐసీఆర్ఏ డేటా చూపించింది. ఇది దాదాపు 41 శాతం బలమైన వార్షిక వృద్ధిని సూచిస్తుందని చెప్పింది.

# వచ్చే ఏడాది జీతాల్లో 9% పెరుగుదల : సర్వే



ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించినప్పటికీ.. వినియోగం, పెట్టుబడులు, విధానపరమైన మద్దతు కారణంగా వచ్చే ఏడాది భారత్ (%×అఉఝ%)లో ఉద్యోగుల జీతాలు 9 శాతం పెరిగే అవకాశం ఉంది. ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించినప్పటికీ.. వినియోగం, పెట్టుబడులు, విధానపరమైన మద్దతు కారణంగా వచ్చే ఏడాది భారత్ లో ఉద్యోగుల జీతాలు 9 శాతం పెరిగే అవకాశం ఉంయాన్యువల్ శాలరీ ఇంక్రీజ్ అండ్ టర్నోవర్ సర్వే ద్వారా ఈ విషయం వెల్లడైంది. 2025లో నమోదైన 8.9 శాతం జీతాల వృద్ధి కంటే.. వచ్చే ఏడాది జీతాలు సుమారు 9 శాతం పెరుగుతాయని %ూశీఅ% సర్వే అంచనా వేసింది. భారత్‌లోని దాదాపు 1,060 సంస్థల నుంచి అభిప్రాయాలను సేకరించింది. ఇందులో 2026లో రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలు 10.9 శాతం, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు 10 శాతం చొప్పున జీతాలు పెంచే అవకాశం ఉన్నట్లు తేలింది. అయితే టెక్నాలజీ కన్సల్టింగ్ రంగంలో జీతాల వృద్ధి గతేడాదితో పోలిస్తే కొంత తగ్గుదల కనిపిస్తోంది. ఎగుమతులు తగ్గడం, ఏఐ (కృత్రిమ మేధస్సు) ప్రభావం కారణంగా టెక్నాలజీ కన్సల్టింగ్ రంగాలు మాత్రం జీతాల పెంపు 6.5 శాతానికే పరిమితం చేయనున్నాయి. 2025 ఐటీ కంపెనీలు 7 శాతం జీతాల పెరుగుదలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ఆటోమోటివ్, వాహనాల తయారీలో జీతాల పెంపు 9.6 శాతంగా అంచనాలు ఉన్నాయి. ఇంజినీరింగ్ డిజైన్ సేవల్లో (9.7 శాతం), రిటైల్ (9.6 శాతం), లైఫ్ సైన్సెస్ (9.6 శాతం) జీతాల పెరుగుదల ఉండే అవకాశం ఉందని సదరు సర్వే వెల్లడించింది.

# సూచీల వరుస ర్యాలీకి బ్రేక్ దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస లాభాలకు బ్రేక్‌పడింది.




గత నాలుగు రోజులుగా భారీగా పెరిగినసూచీలకుబ్లూచిప్‌సంస్థ లషే ర్ల అమ్మకాలు పోటెత్తడంతో సూచీలు నష్టపోయాయి.దేశీయస్టాక్‌మా ర్కట్లవ రుసలాభాలకు బ్రేక్‌పడింది. గత నాలుగురోజులుగాభారీగాపెరిగిన సూచీలకుబ్లూచిప్‌సంస్థలషేర్ల అమ్మకాలు పోటెత్తడంతోసూచీలు నష్టపోయాయి. ఇంట్రాడేలో 82 వేల పైకి చేరుకున్న 30షేర్లఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివర్లో మదుపరులుఅమ్మకాలకుమొగ్గు చూపడంతో నష్టాలోకి జారుకున్నది. మార్కెట్ ముగిసే సమయానికి 153.09 పాయింట్లు కోల్పోయి 81,773.66 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ సైతం 62.15 పాయింట్లు కోల్పోయి 25,046.15 వద్ద స్థిరపడింది. వాహన, రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్ రంగ షేర్లు భారీగా నష్టపోవడం వల్లనే సూచీల ర్యాలీకి బ్రేక్‌పడిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.టాటా మోటర్స్, మహీంద్రా, భారత ఎలక్ట్రానిక్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్, రిలయన్స్ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించలేదు. కానీ, టైటాన్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్, టెక్ మహీంద్రా షేర్లు లాభాల్లో ముగిశాయి. వరుస ర్యాలీ తర్వాత మదుపరులు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడం, రెండో త్రైమాసికపు ఆర్థిక ఫలితాల కంటే ముందు పెట్టుబడిదారులు అప్రమత్తతకు మొగ్గుచూపడం కూడా పతనానికి దోహదం చేశాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రంగాలవారీగా రియల్టీ 1.88 శాతం నష్టపోగా, పవర్ 1.49 శాతం, వాహన 1.35 శాతం, యుటిలిటీ 1.29 శాతం తగ్గుముఖం పట్టాయి. మరోవైపు, ఐటీ 1.67 శాతం, టెక్నాలజీ 1.34 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి

# ఆకాశమే హద్దుగా పుత్తడి.. రికార్డుస్థాయికి చేరుకున్న పదిగ్రాముల పుత్తడి ధర



బంగారం హద్దు అదుపు లేకుండా దూసుకుపోతున్నది. రోజుకొక ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న పుత్తడి మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. గత మూడు రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం ధర బుధవారం ఏకంగా మరో రూ.2,600 ఎగబాకింది. రూ.2,600 పెరిగి రూ.1.26 లక్షలకు చేరిన విలువమూడు రోజుల్లో రూ.6 వేలు పెరిగిన ధర బంగారం హద్దు అదుపు లేకుండా దూసుకుపోతున్నది. రోజుకొక ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న పుత్తడి మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. గత మూడు రోజులుగా పెరుగుతూవచ్చినబంగారంధంబుధవారంఏకంగా మరో రూ.2,600 ఎగబాకింది. ఇప్పటికే సామాన్యుడికి అందనంత దూరానికి చేరుకున్న విలువ మధ్యతరగతి వారికి కూడా అందనంటున్నది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర ఏకంగా రూ.2,600 ఎగబాకి రూ.1.26 లక్షలను అధిగమించింది. చివరకు రూ.1,26,600 వద్ద ముగిసింది. గడిచిన మూడు రోజుల్లోనే తులం ధర ఏకంగా రూ.6 వేలు పెరిగినట్టు అయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన తులం గోల్డ్ ధర కూడాఅంతేస్థాయిలోపెరిగిరూ.1.26లక్షలుపలికింది. అంతకు ముందుఇదిరూ.1,23,400గా ఉన్నది.వెండిది అదే దారిబంగారంతో పాటు వెండి పరుగులు పెడుతున్నది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి భారీగా పెరిగింది. కిలో ధర రూ.3,000 అధికమై రూ.1,57,000కి చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.1.54 లక్షలుగా ఉన్నది. సోమవారం రోజున రూ.1,57,400 రికార్డు ధరకు చేరుకున్న విషయంతెలిసిందే.ఔన్స్‌గోల్డ్‌ధర4 వేల డాలర్లుఅంతర్జాతీయమార్కెట్లో పసి డిహద్దులేకుండాదూసు కుపోతున్నది.అమెరికాషట్‌డౌన్ నేపథ్యంలోపెట్టుబడిదారులు ఎగబడి పుత్తడిని కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు సెంట్రల్ బ్యాంకులు కూడాభారీగాబంగారాన్నికొను గోలుచేయడంకూడాధరలు పెరగడానికి ప్రధాన కారణం. దీంతో గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర కీలక మైలురాయి 4 వేల డాలర్లను అధిగమించింది. ఈ స్థాయికి ధరను చేరుకోవడం ఇదే తొలిసారి. స్పాట్ గోల్డ్ ధర 2 శాతం ఎగబాకి 4,049.49 డాలర్లు పలికింది. అలాగేఔన్స్‌వెండి 2 శాతం ఎగబాకి 49.07 డాలర్లకు చేరుకున్నది.అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా రోజుకొక గరిష్ఠ స్థాయిలో నమోదవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధానకారణాలనిఆల్‌ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడంతో వీటి ధరలు పుంజుకున్నాయని తెలిపింది.2 ఈ ఏడాదిలో ఇప్పటి వరకు బంగారం ధర రూ.47,650 లేదా 60.35 శాతం ఎగబాకింది. డిసెంబర్ 31, 2024న రూ.78,950గా ఉన్న పదిగ్రాముల ధర ప్రస్తుతం రూ.1,26,600కి చేరుకున్నది.2 2025లో కిలో వెండి రూ.67,300 లేదా 75.03 శాతం పెరిగింది. గతేడాది చివరి రోజు రూ.89,700గా ఉన్న కిలో ధర ప్రస్తుతం రూ.1,57,000కి చేరుకున్నది.

# అమ్మకాల ఒత్తిడి.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయ. ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా అన్ని రంగాల్లో అమ్మకాలు కనిపించాయి. దాంతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు ఉదయం ఫ్లాట్‌గానే మొదలయ్యాయి.దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయ. ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా అన్ని రంగాల్లో అమ్మకాలు కనిపించాయి. దాంతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు ఉదయం ఫ్లాట్‌గానే మొదలయ్యాయి. ఆ తర్వాత మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి స్వల్పంగా కోలుకోవడంతో భారీ నష్టాల నుంచి బయటపడ్డాయి.ఉదయం 81,8 99.51 పాయింట్ల ప్రారంభమైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 81,646.08 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. అత్యధికంగా82,257.74 పాయింట్ల గరిష్టానికిపెరిగింది.చివరకు 153.09 పాయింట్లు తగ్గి.. 81,773.66 వద్ద ముగిసింది.నిఫ్టీ సైతం 62.15 పాయింట్లు తగ్గి 25,046.15 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్0.4శాతం పతనమయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.7 శాతం, ఐటీ 1.5శాతం లాభపడ్డాయి. ఇక రియాల్టీ, టెలికాం, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఆటో 0.3శాతం నుంచి 2శాతం వరకు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, జియో ఫైనాన్షియల్, ఓఎన్‌జీసీ, ట్రెంట్ నష్టాల్లో ముగియగా.. టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, మ్యాక్స్ హెల్త్‌కేర్ లాభపడ్డాయి. రూ.695.83 ఫ్లోర్ ధరతో క్యూఐపీని ప్రారంభించిన తర్వాత అనంత్ రాజ్ షేర్లు 5శాతం తగ్గాయి. రూ.707 కోట్ల విలువైన ఆర్డర్ల తర్వాత సాత్విక్ గ్రీన్ ఎనర్జీ షేర్లు 10శాతం వృద్ధి చెందింది.క్యూవన్ లాభం 67శాతం పెరిగినప్పటికీ మంగళసూత్ర షేర్ల శ్రింగర్ హౌస్ 2శాతం పతనమయ్యాయి. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి నీలా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర 11శాతం పెరిగింది. ది కార్డ్ కంపెనీతో సహకారంతో డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ షేర్ ధర 5శాతం పెరిగింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ క్యూ2 హోల్‌సేల్స్ 24.2శాతం తగ్గడంతో టాటా మోటార్స్ షేర్లు 2.5శాతం పడిపోయాయి. క్యూ2లో రూ.4,570 కోట్ల ప్రీసేల్స్ ఉన్నప్పటికీ లోధా డెవలపర్స్ షేర్లు 1.5శాతం తగ్గాయి. త్రైమాసిక గణాంకాలు మెరుగ్గా ఉండడంతో టైటాన్ షేర్లు 4శాతం పెరగ్గా.. బార్వాహ్ ప్లాంట్‌లో తయారీ ప్రారంభించడంతో అసోసియేటెడ్ ఆల్కహాల్, బ్రూవరీస్ షేర్లు దాదాపు 3శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్, ఆర్‌బీఎల్ బ్యాంక్, ఎంఆర్‌ఎఫ్, హీరో మోటోకార్ప్, కెనరా బ్యాంక్, గాబ్రియేల్ ఇండియా, యాత్ర ఆన్‌లైన్, అథర్ ఎనర్జీ, టైమెక్స్ గ్రూప్, ఇంద్రప్రస్థ మెడికల్, నెట్‌వెబ్, ఐనాక్స్ గ్రీన్, జీఆర్‌ఎం ఓవర్సీస్, వీ2 రిటైల్ వంటి 120 కంటే ఎక్కువ స్టాక్‌లు బీఎస్‌ఈలో 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి.

# అదానీ డిఫెన్స్ పన్ను ఎగవేత.. దర్యాప్తు చేస్తున్న డీఆర్ఐ




గౌతమ్ అదానీకి చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ రక్షణ రంగ సంస్థ అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ పన్ను ఎగవేతలకు పాల్పడినట్టు తెలిసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం. గౌతమ్ అదానీకి చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ రక్షణ రంగ సంస్థ అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ పన్ను ఎగవేతలకు పాల్పడినట్టు తెలిసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం. భారత భద్రతా బలగాలు వినియోగించే క్షిపణులు, డ్రోన్లు, చిన్నతరహా ఆయుధాల తయారీలో వాడే విడిభాగాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకొని, వాటిపై దిగుమతి సుంకాలను చెల్లించకుండా అదానీ డిఫెన్స్ మోసపూరితంగా ఎగ్గొట్టినట్టు తెలుస్తున్నది. ఈ క్రమంలోనే భారతీయ రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ (డీఆర్ఐ) ఈ ఏడాది మార్చిలోనే దర్యాప్తు మొదలుపెట్టింది.ఇదీ సంగతి..రాయిటర్స్ కథనం ప్రకారం.. తప్పుడు వివరాలతో దాదాపు రూ.80 కోట్ల (9 మిలియన్ డాలర్లు) కస్టమ్స్ సుంకాలు, ఇతర పన్నులను అదానీ సంస్థ ఎగవేసినట్టు ఇద్దరు ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలియజేశారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25) అదానీ డిఫెన్స్ ఆదాయం 76 మిలియన్ డాలర్లలో ఇది 10 శాతం కంటే ఎక్కువ. అలాగే నాటి సంస్థ లాభంలో సగాని కంటే అధికం. నిజానికి ఇలాంటి కేసుల్లో ఎగవేసిన పన్ను మొత్తాలకు సమానంగా అదనపు జరిమానాలు విధిస్తారు. దీన్నిబట్టి అదానీ సుమారు రూ.160 కోట్లు (18 మిలియన్ డాలర్లు) చెల్లించాల్సి ఉంటుందన్నమాట. మరోవైపు అదానీ గ్రూప్ ఈ అంశంపై స్పందించింది. డీఆర్ఐ కొన్ని వివరణలను కోరిందని, వాటిని ఇచ్చామని తెలియజేసింది. అంతేగాక ఇది ముగిసిపోయిన వ్యవహారమని అదానీ అధికార ప్రతినిధి ఒకరు చెప్తుండగా, సెటిల్మెంట్‌కు కంపెనీ ఏవైనా చెల్లింపులు చేసిందా? లేదా? అన్నది మాత్రం చెప్పలేదు. అయితే దిగుమతుల సమయంలో సదరు విడిభాగాలను తప్పుగా పేర్కొన్నారని దర్యాప్తులో అదానీ కంపెనీ వర్గాలు చెప్పినట్టు ప్రభుత్వ అధికారి ఒకరు అంటున్నారు. అలా పన్నులు చెల్లించకుండా తప్పించుకున్నారని చెప్తున్నారు. కానీ వాటిని ఏమిటని చూపించారన్న సమాచారం మాత్రం లేదు. అయితే షార్ట్-రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిస్సైల్ సిస్టమ్స్ విడిభాగాలను దిగుమతి చేసుకొని, లాంగ్-రేంజ్ మిస్సైల్స్ విడిభాగాలుగా కస్టమ్స్ అధికారులకు చూపినట్టు తెలుస్తోంది. వీటికి సుంకాల మినహాయింపున్నది. కానీ షార్ట్-రేంజ్ మిస్సైల్స్ విడిభాగాలకు 10 శాతం దిగుమతి సుంకం, 18 శాతం స్థానిక పన్ను వర్తిస్తుంది. వీటిని తప్పించుకోవాలనే తప్పుడు సమాచారాన్ని అదానీ కంపెనీ ఉద్దేశపూర్వకంగా ఇచ్చిందని అధికార వర్గాల మాట.గతంలోనూ..ఇటీవలే అదానీ గ్రూప్‌నకు స్టాక్స్ అక్రమాలపై మార్కెట్ రెగ్యులేటర్ సెబీ క్లీన్‌చిట్ ఇచ్చినది తెలిసిందే. అయినప్పటికీ ఇంకా డజనుకుపైగా నిబంధనల ఉల్లంఘన ఆరోపణల్ని అదానీ గ్రూప్ ఎదుర్కొంటుండటం గమనార్హం. ఇక బొగ్గు దిగుమతుల ఇన్వాయిస్‌లకు సంబంధించి 2014 నుంచే అదానీ గ్రూప్‌పై డీఆర్ఐ దర్యాప్తు చేస్తున్నది. కానీ తాము ఏ తప్పూ చేయలేదని వాదిస్తున్న చేసుకున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.అదానీ కోసం పర్యావరణ నిబంధనల్లో మార్పుమహారాష్ట్రలోని కల్యాణ్ జిల్లాలో అదానీ గ్రూప్ నెలకొల్పదలిచిన సిమెంట్ ఫ్యాక్టరీ కోసం కేంద్ర ప్రభుత్వం పర్యావరణ నిబంధనల్లో మార్పులు చేయడానికి సిద్ధపడుతున్నది. అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్ కల్యాణ్ జిల్లాలో రూ.1,400 కోట్ల వ్యయంతో 26 హెక్టార్లలో పరిశ్రమను స్థాపించేందుకు ప్రతిపాదించింది. ముంబై మెట్రోపాలిటన్ నగర పరిధిలో ఉండే కల్యాణ్ జిల్లాలోని దాదాపు 11 గ్రామాల ప్రజలు ఈ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల మహారాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు నిర్వహించిన బహిరంగ విచారణలో పాల్గొన్న స్థానికులు సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు. జనసాంద్రత అధికంగా ఉండే ప్రదేశంలో సిమెంట్ ఫ్యాక్టరీ ఎలా ఏర్పాటుచేస్తారని, సదరు పరిశ్రమ వల్ల దుమ్ము, ధూళితోపాటు సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ వంటి విషపూరిత వాయువులు వెలువడతాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ గత నెల 26న ఓ ముసాయిదా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 'కాప్టివ్ విద్యుత్తు ప్లాంట్ లేని సిమెంట్ గ్రైండింగ్ యూనిట్'కు ముందస్తు పర్యావరణ అనుమతులు అవసరం లేదని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలను 60 రోజుల్లో తెలియజేయాలని పేర్కొంది. కాగా ఈ నోటిఫికేషన్ విషయం తమకు ఇంతవరకు తెలియదని కల్యాణ్ సమీపంలోని కోలివాడ గ్రామ సర్పంచ్ సుభాష్ పాటిల్ చెప్పారు. నోటిఫికేషన్ తమకు అందిందని, దీనిపై 60 రోజుల్లో అభ్యంతరాలు లేదా సూచనలు చేయవచ్చని కాలుష్య నియంత్రణ బోర్డు అధికారి చెప్పారు. గడువు పూర్తయిన వెంటనే తుది నిర్ణయం వెలువడుతుందని అన్నారు.




## 'మాస్ జాతర' పాటపై నెటిజన్ల ట్రోల్స్.. స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన రవితేజ!

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న మోస్ట్ అవైయిటెడ్ చిత్రం 'మాస్ జాతర'. ఈ సినిమా పలు కారణాల వల్ల విడుదల వాయిదా పడుతూ వస్తోంది. దీంతో ఆయన అభిమానులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఈక్రమంలోనే.. రవితేజ 'మాస్ జాతర' ఫుల్ ఎంటర్‌టైన్ చేసేందుకు అక్టోబర్ 31న థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో చిత్రబృందం ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు. తాజాగా, రవితేజ, శ్రీలీల భాను భోగవరపు సుమతో చిట్ చాట్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా.. గత కొద్ది రోజులుగా 'మాస్ జాతర' సాంగ్‌పై ట్రోల్స్ చేస్తున్న నెటిజన్లకు రవితేజ కౌంటర్ ఇచ్చాడు. అసలు విషయంలోకి వెళితే.. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన ఓలే ఓలే సాంగ్ బాగానే మార్కులు కొట్టేసి యూట్యూబ్‌లో ట్రెండింగ్ అయింది. ఇది ఎంతగా పాపులర్ అయ్యిందో.. అంతే స్థాయిలో విమర్శలు, ట్రోల్స్ కూడా ఎదుర్కొంది. ఇందులో "నీ అమ్మ, నీ అయ్యా, నీ అక్క నీ చెల్లి గుంట నీ ఒళ్లో కొచ్చి పంట, సిగ్గు లేదు, షేరము లేదు, లాగు లేదు" అనే పదాలు వివాదాస్పదమయ్యాయి. చాలామంది అసభ్యంగా ఉందంటూ ట్రోల్స్ చేస్తున్నారు. జానపద స్టైల్ పేరుతో పాటలను పాడు చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే రవితేజ ఈ విషయంపై స్పందిస్తూ.. "పాటలోని కొన్ని లైన్స్ మాత్రమే విని కొందరు విమర్శలు చేస్తున్నారు. కానీ ఆ పాట అర్థం తెలియాలంటే సినిమా చూస్తేనే అర్థమవుతుంది. కాబట్టి ట్రోల్స్ చేయడం కరెక్ట్ కాదు.. మొత్తం వినండి. ఈ పాటను కథ డిమాండ్‌ను బట్టి పెట్టారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలు పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టకున్నట్లు అనిపిస్తుంది. వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారు." అని చెప్పుకొచ్చారు. కాగా, 'మాస్ జాతర' మూవీ శ్రీలీల, రవితేజ కాంబోలో రాబోతున్న రెండో ప్రాజెక్ట్ కావడంతో ప్రేక్షకుల్లో అంచనాలున్నాయి. భాను భోగవరపు దర్శకత్వంలో రాబోతుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు.

# ఇది నాకు పెద్ద సవాలుగా మారింది..

మలయాళ యంగ్ హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ 'హలో' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ తర్వాత తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు దక్కించుకుని ఇండస్ట్రీలో రాణిస్తోంది. ఇక ఇటీవల లోకా: చాప్టర్ 1' సినిమాతో అమ్మడు రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఈ మూవీ ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌గా నిలిచింది. అంతేకాకుండా 'లోకా:చాప్టర్1' మూవీతో కళ్యాణి సూపర్ హీరోగా మారిన మొదటి బ్యూటీగా రికార్డు క్రియేట్ చేసింది. భారీ కలెక్షన్లు రాబట్టి.. బాక్సాఫీసును షేక్ చేస్తోంది. ఇప్పటికీ థియేటర్స్‌లో సక్సెస్ ఫుల్‌గా సాగుతోంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, కళ్యాణి ప్రియదర్శన్ ఓ కొత్త సినిమాను ప్రటిస్తూ ఓ పోస్ట్ పెట్టింది. 'జీని' తమిళ చిత్రంతో రాబోతుంది. ఇక ఇందులోంచి ఫస్ట్ సింగిల్ 'అబ్ది.. అబ్ది' సాంగ్ షేర్ చేస్తూ.. "నటిగా నేను ఎప్పుడూ చేయని పనులు చేయడానికి నన్ను నేను సిద్ధం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. ఇది నాకు సవాలుగా మారింది. ఈ పాట అలాంటి క్షణాలలో ఒకటి. మా దర్శకుడు భువనేష్ దాని గురించి నాకు చెప్పినప్పుడు, అతను ఇంత మంచి వాణిజ్య సంగీత భాగాన్ని 'జీని' కథలో నిజమైన, ముఖ్యమైన భాగంగా ఎంత చక్కగా తీర్చిదిద్దాడో చూసి నేను ఆశ్చర్యపోయాను. మీరందరూ దానిని సినిమాలో చూసే వరకు నేను వేచి ఉండలేను. దాని వెనుక ఉన్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఈ సినిమా కోసం నేను చాలా కష్టపడి పనిచేశాను. కొత్తగా ప్రయత్నించాను. మీ అందరికీ ఇది నచ్చుతుందని నేను నిజంగా ఆశిస్తున్నాను" అని రాసుకొచ్చింది. అలాగే రెడ్ కలర్ డ్రెస్ ధరించి నడుము, చూపిస్తూ కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది.




# కార్తీ 'వా వాతియార్' రిలీజ్ డేట్ ఫిక్స్..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీకి వచ్చిన కార్తీ ఎన్నో హిట్స్ తన ఖాతాలో వేసుకున్నారు. గత ఏడాది 'సత్యం సుందరం'తో ప్రేక్షకులను మెప్పించారు. ప్రజెంట్ వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. తన నటనతో ప్రేక్షకుల కట్టిపడేసిన కార్తీ 'వా వాతియార్' మూవీతో రాబోతున్నారు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై కెఇ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఇక ఇందులో కార్తీ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటం విశేషం. ఇప్పటికే ఖాకి, సర్దార్ వంటి చిత్రాల్లో పోలీస్‌గా నటించిన ఆయన మూడో సారి అదే గెటప్‌లో కనిపించనున్నాడు. ఈ సినిమాలో సత్యరాజ్, రాజ్ కిరణ్, జిఎం సుందర్, కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే 'వా వాతియార్' నుంచి విడుదలైన అప్డేట్స్ ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఇక ఈ మూవీ పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. దీంతో కార్తీ ఫ్యాన్స్ తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఎప్పుడెప్పుడు థియేటర్స్‌లోకి వస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, మూవీ మేకర్స్ 'వా వాతియార్' రిలీజ్ తేదీని ప్రకటిస్తూ అధికారిక ప్రకటన చేశారు. ఈ సినిమా డిసెంబర్ 5న థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు తెలుపుతూ.. కార్తీ ఓ తాడు పట్టుకుని నిల్చొన్న పోస్టర్‌ను షేర్ చేశారు. ఇక పోస్టర్‌నంతా ఎరుపు రంగుతో డిజైన చేయడం గమనార్హం. ఈ పోస్ట్‌కు "ది స్వాగ్ మాస్టర్ డేట్ లాక్ చేసుకున్నాడు. డిసెంబర్ 5న 'వా వాతియార్' థియేటర్స్‌లో బ్లాస్ట్ చేయనుంది" అనే క్యాప్షన్ జత చేశారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న కార్తీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.





# కాంతారకు అక్కడ షాకే..



గత గురువారం ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైంది కాంతార: చాప్టర్-1 సినిమా. రిలీజ్ ముంగిట అడ్వాన్స్ బుకింగ్స్ ఆశించినంత జోరుగా లేకపోయినా.. విడుదల రోజు అద్భుత స్పందనే వచ్చిందీ చిత్రానికి. తొలి రోజే రూ.90 కోట్ల దాకా గ్రాస్ కొల్లగొట్టిందీ సినిమా. వీకెండ్లోనే వసూళ్లు రూ.300 కోట్లను దాటిపోయాయి. వారాంతం అయ్యాక వసూళ్లు డ్రాప్ అయినప్పటికీ.. అది ఆందోళన కలిగించే స్థాయిలో అయితే లేదు. కన్నడ, తెలుగు, తమిళంలో సినిమాకు మంచి స్పందనే వస్తోంది. దేశవ్యాప్తంగా కాంతార ప్రీక్వెల్ మంచి ఊపులోనే సాగుతోంది. ఈ వీకెండ్లో పెద్ద రిలీజ్‌లేమీ లేవు కాబట్టి.. కాంతార: చాప్టర్-1 ఇండియన్ బాక్సాఫీస్‌లో లీడర్‌గా కొనసాగడం ఖాయం. కన్నడలో, హిందీలో సినిమాకు లాంగ్ రన్ ఉంటుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. తెలుగులో కూడా దీపావళి సినిమాలు వచ్చే వరకు కాంతారకు ఢోకా లేనట్లే. మొత్తంగా ఇండియాలో అన్ని ఏరియాల బయ్యర్లకు మంచి లాభాలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. కానీ ఓవర్సీస్‌లో మాత్రం కాంతార: చాప్టర్-1కు బాక్సాఫీస్ దగ్గర షాక్ తప్పేలా లేదు. ముఖ్యంగా యుఎస్‌లో ఈ సినిమా బయ్యర్‌కు నష్టాలు అనివార్యంగా కనిపిస్తున్నాయి. ఈ సినిమా ఓవర్సీస్ రైట్స్ కోసం ఏకంగా 50 కోట్ల దాకా పెట్టుబడి పెట్టేశారు. కాంతార ప్రీక్వెల్ కావడంతో జనం ఎగబడి చూస్తారనే ధీమాతో భారీ పెట్టుబడి పెట్టారు. కానీ ఈ చిత్రం ప్రిమియర్స్ నుంచే ఆశించిన వసూళ్లు రాబట్టలేదు. వీకెండ్ అయ్యేసరికి వసూళ్లు 2.7 మిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయి. రెండో వీకెండ్ కూడా మంచి వసూళ్లే వస్తాయని అంచనా వేస్తున్నప్పటికీ.. అవి సరిపోవు. ఫుల్ రన్లో వసూళ్లు 4-5 మిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

# విక్రమ్ కొడుకు కామెంట్లపై దుమారం



కోలీవుడ్లో అరంగేట్రానికి ముందే మంచి హైప్ తెచ్చుకున్నప్పటికీ.. తొలి సినిమా విషయంలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో బాగా ఇబ్బంది పడ్డ నటుడు ధ్రువ్ విక్రమ్. లెజెండరీ నటుడు విక్రమ్ తనయుడైన ఈ కుర్రాడిని అర్జున్ రెడ్డి రీమేక్ వర్మతో లాంచ్ చేయాలనుకున్నారు. కానీ సీనియర్ దర్శకుడు బాల తీసిన ఆ సినిమాపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ చిత్రాన్ని ట్రాష్‌లో పడేశారు.మళ్లీ ఆదిత్య వర్మ పేరుతో అదే సినిమాను అర్జున్ రెడ్డి అసిస్టెండ్ డైరెక్టర్ గిరీశయ్యతో రీమేక్ చేయిస్తే.. అది ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. ధ్రువ్ నటనకు పాజిటివ్ ఫీడ్ బ్యాకే వచ్చింది. తర్వాత తన తండ్రి విక్రమ్‌తో కలిసి మహాన్ మూవీ చేశాడు. ఆ సినిమాలో ధ్రువ్ పాత్రకు, నటనకు మంచి పేరే వచ్చింది. కట్ చేస్తే తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఇప్పుడు బైసన్ అనే సినిమాతో రాబోతున్నాడు. పరియేరుం పెరుమాల్, కర్ణన్, మామన్నన్, వాళై లాంటి గొప్ప సినిమాలు తీసిన మారి సెల్వరాజ్.. ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేశాడు. ఈ సినిమా ప్రోమోలు గొప్పగా అనిపించాయి. ఐతే దీపావళి కానుకగా ఈ నెల 17న బైసన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ ఈవెంట్లో ధ్రువ్ చేసిన కామెంట్స్ వివాదాస్పదం అయ్యాయి. తన తొలి రెండు చిత్రాలను ప్రేక్షకులు చూడకపోయినా. పర్వాలేదని.. కానీ బైసన్ మాత్రం కచ్చితంగా చూడాలని.. సినిమాల్లోకి ఇదే తన అసలైన ఎంట్రీ అని భావిస్తున్నానని ధ్రువ్ పేర్కొన్నాడు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332